


నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

## కరీంనగర్

పెద్దపల్లి, జగిత్యాల, రాజన్నసిరిసిల్ల

గురువారం 10 జూలై 2025 | 12 పేజీలు






## కరీంనగర్ అంబేద్కర్ స్టేడియంలో

# అట్టహాసంగా సైకిళ్ల పంపిణీ

- మోదీ స్ఫూర్తితోనే ఈ సైకిళ్ల పంపిణీ
- అతి త్వరలో ప్రభుత్వ స్కూల్ విద్యార్థులందరికీ 'మోదీ కిట్స్' ఇస్తా
- విద్యారంగానికి ఎనలేని ప్రాధాన్యతనిస్తున్న మోదీ సర్కార్
- మీ తల్లిదండ్రుల కష్టాన్ని గుర్తుచేసుకోండి
- తల దించుకుని చదవండి... తల ఎత్తుకునేలా ఉన్నత స్థానాల్లోకి వెళ్తారు
- కేంద్ర హెూం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్

సూర్య - కరీంనగర్ ప్రతినిధి :

కరీంనగర్ అంబేద్కర్ స్టేడియంలో కేంద్ర హెూం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ టెన్త్ చదివే విద్యార్థులకు సైకిళ్లను పంపిణీ చేసే కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ పమేల సత్పతి,నగర పోలీస్ కమిషనర్ గౌస్ ఆలంతో కలిసి ఆయన ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో మొత్తం 20 వేల సైకిళ్లను స్వయంగా కొనుగోలు చేసిన బండి సంజయ్ వాటిని దశల వారీగా పంపణీ చేసే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. బుధవారం కరీంనగర్ టౌన్‌లోని ప్రభుత్వ పాఠశాలల్లో పదో తరగతి చదువుతున్న విద్యార్థులందరికీ ఆయన సైకిళ్లను పంపిణీ చేశారు. 2లో

# వేములవాడ అభివృద్ధికి శ్రీకారం

సూర్య, వేములవాడ

- రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్
- పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ప్రభుత్వ విప్

2లో



## సింగరేణిలో ఎక్కడిక్కడే నిలిచిన బొగ్గు ఉత్పత్తి

- సుమారు రూ.76 కోట్ల నష్టం
- సమ్మెలోకి సుమారు 80 వేల మంది కార్మికులు

సూర్య, సెంటినరీ కాలనీ

2లో





### జగిత్యాల జిల్లా

# అభివృద్ధికి ప్రత్యేక కృషి

- అన్ని రంగాల్లో ముందు ఉంచుతా
- పుష్కరాల వరకు ధర్మపురి క్షేత్రాన్ని తీర్చిదిద్దుతాం..
- ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్

సూర్య జగిత్యాల ప్రతినిధి

జగిత్యాల జిల్లా అభివృద్ధికి ప్రత్యేక కృషి చేస్తానని, అన్ని రంగాల్లో జిల్లాను ముందు ఉంచు తానని రాష్ట్ర ఎస్సీ ఎస్టీ మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరీ లక్ష్మణ్ కుమార్ పేర్కొన్నారు. ఇందుకోసం జిల్లా అధికారులు సహకరించాలని, చిత్తశుద్ధితో పనిచేయాలని సూచించారు. బుధవారం సాయంత్రం జగిత్యాల కలెక్టరేట్లో జిల్లా అభివృద్ధిపై మంత్రి లక్ష్మణ్ కుమార్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమీక్షలో ఎమ్మెల్సీ రమణ, జగిత్యాల, కోరుట్ల ఎమ్మెల్యేలు సంజయ్ కుమార్, కే సంజయ్, జిల్లా కలెక్టర్ (మిగతా 2లో)



# కరీంనగర్ అంబేద్కర్ స్టేడియంలో అట్టహాసంగా సైకిళ్ల పంపిణీ

**సూర్య - కరీంనగర్ ప్రతినిధి :**

ఈ సందర్భంగా బండి సంజ య్ మాట్లాడుతూ ప్రజలకు నిరంతరం అండగా ఉంటూ సమాజానికి సేవ చేయాలనే మాలో ఎప్పటికప్పుడు స్ఫూర్తినింపిన నాయకుడు ప్రియతమ ప్రధాని నరేంద్రమోదీ అన్నారు. వారి బాటలో నడుస్తూ మాకు చేతనైనంత సాయం చేస్తున్నామని తెలిపారు. ఈ సైకిళ్ల పంపిణీ ఆలోచన ఇచ్చిందే జిల్లా కలెక్టర్ అని బేటీ బచావో బేటీ పడావో కార్యక్రమంలో బాలికలకు సైకిళ్లు ఇస్తే బాగుంటుందని కలెక్టర్ ప్రతిపాదించారని తెలిపారు. ఆ ఆలోచనతోనే ఈరోజు టెన్త్ విద్యార్థినీ, విద్యార్థులందరికీ సైకిళ్లు పంపిణీ చేస్తున్నంఅని. ఇవి ప్రభుత్వ నిధులు కావాలి. అట్లని అతను కోట్లు ఖర్చు పెట్టేంత సంపన్నుడిని కాదన్నారు. మా దగ్గరకు వచ్చిన కొందరు కార్పొరేట్ కంపెనీల యాజమానులను మీరు సంపాదించిన సొమ్ములో కొంత సీఎస్సార్ ఫండ్ కింద ఇవ్వాలని కోరితే వారు సానుకూలంగా స్పందించి ఆ నిధులు అందిస్తే వాటితో సైకిళ్లను కొని విద్యార్థులు కు పంపిణీ చేస్తున్నామని చెప్పారు.నేను కూడా చిన్నప్పటి నుండి మీలాగే పేదరికంలో పెరిగినని. ఇక్కడే కాపువాడలో పుట్టి పెరిగినాని తినడానికి ఇబ్బంది పడ్డనాని మా తల్లిదండ్రులు మమ్ముల్ని ఎంతో కష్టపడి చదివించారని చెప్పారు.మీలాగే అనేక కష్టాలు పడ్డనాని అన్నారం. మీ అమ్మనాన్నల్లాగే మా అమ్మనాన్న కూడా వంట చేయడానికి చదివించడానికి నానా కష్టాలు పడ్డవాళ్లే .కష్టపడి ఈ స్థాయికి వచ్చినాని కష్టాలు తెలిసిన వ్యక్తిని కాబట్టే మీరు పడుతున్న ఇబ్బందులు తెలుసుకుని సైకిళ్లను పంపిణీ చేస్తున్నాని తెలియజేసారు. జిల్లా కలెక్టర్ ఈ విషయంలో రోల్ మోడల్ అన్నారు.ఒడిశా నుండి వచ్చి కష్టపడి పనిచేస్తూ మీ అందరికీ స్ఫూర్తిగా ఉన్నారని, పోలీస్ కమిషనర్ బీహార్ నుండి ఇక్కడికి వచ్చారని ఆయన తండ్రి మిలటరీలో పనిచేశారన్నారు. క్రమశిక్షణతో ఎదిగి వచ్చారని వీళ్లే కాదు మహాత్మాగాంధీ, అంబేద్కర్, మోదీ కూడా పేదరికం నుండి ఎదిగిన వాళ్లేనన్నారు. ముఖ్యంగా అంబేద్కర్ ఎన్ని కష్టాలు అనుభవించారో, అంటరానితనాన్ని ఎదుర్కొన్నారే మాటల్లో చెప్పలేం అంజి ఇప్పుడు మీ కష్టాలను తీర్చడానికి మోదీ ఉన్నాడని మా హయాంలో ఆదుకునే వాళ్లే లేరని తెలిపారు.మోదీ ప్రభుత్వం విద్యా రంగానికి ఎనలేని ప్రాధాన్యమిస్తోంది. యూపీఏ హయాంలో బడ్జెట్‌లో విద్యా రంగానికి కేంద్రం 68 వేల 728?కోట్లు మాత్రమే కేటాయిస్తే... ఈ ఒక్క ఏడాదే 2025-26, 1 లక్షా 28 వేల 650?కోట్ల రూపాయలు



కేటాయించిందన్నారు. అంటే యూపీఏతో పోలిస్తే విద్యా రంగానికి నిధుల కేటాయింపు రెట్టింపు పెరిగిందన్నారు. ఈ 11 సంవత్సరాల్లో ఒక్క విద్యా రంగానికే దాదాపు 8?లక్షల కోట్ల రూపాయలకుపైగా ఖర్చు చేశామంటే విద్యా రంగంపై మోదీ ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధి ఏమిటో అర్థం చేసుకోవచ్చన్నారు.అయితే ఇన్ని నిధులు ఖర్చు చేస్తున్నా విద్య అనేది 1976 వరకు రాష్ట్ర ప్రభుత్వాల నిధుల విషయాని కొస్తే రాష్ట్ర ప్రభుత్వంతోపాటు కేంద్రం కూడా నిధులు కేటాయిస్తుంది. అయితే పాఠశాలలను నడిపే బాధ్యతను, స్థానిక భాషలో పాఠ్యంశాలు బోధించే అంశాలను అమలు చేయాల్సింది మాత్రం రాష్ట్ర ప్రభుత్వమేదే అన్నారు. ఎందుకంటే కేంద్ర, రాష్ట్రాల సమన్వయంతో విద్యా రంగం ముందుకు సాగుతుందనే నమ్మకంతోనే ఈ జాతీయ విద్యా విధానాన్ని మోదీ ప్రభుత్వం తీసుకొచ్చిందన్నారు. ఈరోజు మీకందిస్తున్న సైకిళ్లు మోదీ గిఫ్ట్ అతి త్వరలో ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకునే విద్యార్థులకు మోదీ కిట్స్ ను అందజేయబోతున్నాం.ఎన్ని వేల మంది ఉన్నా ఎన్ని లక్షల మంది ఉన్నా వాళ్లందరికీ మోదీ కిట్స్ ను అందిస్తా అన్నారు.మీ తల్లిదండ్రులు ఎంతో పేదరికంలో ఉంటూ మిమ్ముల్ని కష్టపడి చదివిస్తున్నారు. భవిష్యత్తులు ఉన్నత స్థానంలోకి రావాలని కలలు కంటున్నారు. దీనిని దృష్టిలో ఉంచుకుని తలదించుకుని చదవాలని బాగా చదివి తల ఎత్తుకు తిరిగేలా బతకాలని విద్యార్థులకు చెప్పారు. మిమ్ముల్ని చదివించేందుకు మీ తల్లిదం డ్రులు పడుతున్న బాధలను గుర్తు చేసుకుంటూ బాగా చదవాలన్నారు. ఎందుకంటే ప్రజా సంగ్రామ యాత్ర చేస్తున్నప్పుడు ప్రజలు పడుతున్న బాధలను కళ్లారా చూసినాని ఇయాళ నేను ఎంపీగా గెలిచానంటే అందులో 50 శాతం ఓట్లు పిల్లలు తమ కుటుంబ సభ్యులపై ఒత్తిడి తెచ్చి ఒట్టు వేయించుకుని పువ్వు గుర్తుపై ఓటేసేలా చేశారన్నారు.నామీద ఇంత అభిమానం కురిపిస్తున్న పిల్లల రుణం ఏ విధంగా తీర్చుకోవాలని నిరంతరం ఆలోచిస్తున్నా. మనస్ఫూర్తిగా నాకు చేతనైనంతా ఈ సమాజానికి, పిల్లలకు సేవ చేస్తున్నా. అందులో భాగంగానే ఈ సైకిళ్లను పంపిణీ చేస్తున్నా. భవిష్యత్తులో మరిన్ని కార్యక్రమాలు చేస్తూ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ అభివృద్ధి చేస్తానాని, ఎంపీగా ఉన్నంత కాలం ప్రతి ఏటా టెన్త్ చదివే విద్యార్థులందరికీ సైకిళ్లను అందజేస్తాన్నారు. మోదీ కిట్స్ కూడా అందజేస్తానాని ఇది నా హామీ అన్నారు.మీ భవిష్యత్తుకు సైకిల్ ను వాడుకోండి. ఆయురోగ్యాలంతో నిండు నూరేళ్లు వర్ధిల్లుతూ మిమ్ముల్ని కన్న తల్లిదండ్రుల కలలను నెరవేర్చాలని అమ్మవారిని పార్థిస్తున్నానని చెప్పారు.

**టీచర్ ఎమ్మెల్సీ మల్క కొమరయ్య :**

బండి సంజయ్ సైకిళ్ల పంపిణీ కార్యక్రమం మా అందరికీ ఆదర్శం. ఇతర ప్రజా ప్రతినిధులు కూడా స్ఫూర్తిగా తీసుకుని దేశవ్యాప్తంగా విద్యార్థులకు సైకిళ్లను పంపీణీ చయాలనే ఆలోచనను తీసుకొచ్చారని అన్నారు.

**జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి :**

ప్రభుత్వ పాఠశాలల్లో టెన్త్ చదివే విద్యార్థినీ, విద్యార్థులందరికీ 20 వేల సైకిళ్లను ఇవ్వడం గొప్ప విషయం. ఈ క్రెడిట్ అంతా కేంద్ర మంత్రిదే. పిల్లలకు మొదటి ఆస్తి సైకిల్. నాకు కూడా చిన్నప్పుడు సైకిలే నా ఆస్తి. ఆటోలు, బైకులు, కార్లపై స్కూల్ కు వెళ్లి ట్రాఫిక్ కు కారణం కంటే సైకిల్ పై స్కూల్ వెళ్లడమే మంచిది. దీనివల్ల ఎవరిపై ఆధారపడకుండా సమయానికి స్కూల్ కు వెళ్లి వచ్చే అవకాశవుంది. ప్రతి తల్లిదండ్రులు తమ పిల్లలకు సైకిల్ అలవాటు చేయాలి. తద్వారా ఫిజికల్ ఫిట్ నెస్ కూడా ఉంటుందనే విషయాన్ని గుర్తుంచుకోవాలి. ఒక్క మాటలో చెప్పాలంటే సెల్ఫ్ కాన్ఫిడెన్స్ కు ప్రతీక సైకిల్. మీరు అంతా బాగా చదివి టెన్త్ క్లాస్ ఫలితాల్లో అగ్రగామిగా నిలవాలన్నారు.

**కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం :**

ఇది చాలా గ్రాండ్ ప్రోగ్రాం. భేటీ బచావో బేటీ పడావో కార్యక్రమంలో కేంద్ర మంత్రి ప్రతిపాదన చేశారు. ఇంత తొందరగా కార్యరూపం దాల్చేలా చేయడం చాలా గొప్ప విషయం. మనస్ఫూర్తిగా కేంద్ర మంత్రికి అభినందనలు చెబుతున్నా. నాకు సైకిల్ చాలా ఇష్టం. నా ఇంటర్వ్యూలో కూడా ఈ అంశంపై మాట్లాడిన. సైకిల్ పై జాగ్రత్తగా వెళ్లాలి. లేకుంటే ప్రమాదాలు జరిగే ప్రమాదముందన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ అశ్వినీ, మున్సిపల్ కమిషనర్ ప్రపుల్ దేశాయ్, మాజీ ఎమ్మెల్యే బొడిగె శోభ, బీజేపీ కరీంనగర్, సిరిసిల్ల జిల్లాల అధ్యక్షులు గంగాడి క్రిష్ణారెడ్డి, రెడ్డబోయిన గోపి, మాజీ మేయర్లు, డి.శంకర్, సునీల్ రావు, మాజీ డిప్యూటీ మేయర్ గుగ్గిళ్ల రమేశ్, ఆర్డీవో, డీఈవోతోపాటు పలువురు అధికారులు హాజరయ్యారు.

# సింగరేణి లో ఎక్కడిక్కడే నిలిచిన బొగ్గు ఉత్పత్తి.

**సూర్య, సెంటినరీ కాలనీ**



సింగరేణి సంస్థలో ఒక్క రోజు సమ్మె ప్రభావం కానవచ్చింది. దేశవ్యాప్తంగా బుధవారం ఒక్క రోజు టోకెన్ సమ్మె చేయాలని ప్రధాన కార్మిక సంఘాలు పిలుపునిచ్చిన విషయం విదితమే. కార్మికులకు వ్యతిరేకంగా నాలుగు లేబర్ కోడ్స్ ను కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అమలు చేయడాన్ని నిరసిస్తూ ఏఐటియుసి, ఐఎన్టియుసి, టిబిజికెఎస్, సిఐటియు, హెచ్ఎంఎస్, ఐఎఫ్టీయూ, తదితర సంఘాలు సమ్మెకు మద్దతు పలికాయి. గత 10 రోజులుగా 18 ఓపెన్ కాస్ట్ లు, 22 భూగర్భ గనుల పై సమ్మె చేయాలని కార్మిక సంఘాలు జెఏసి గా ఏర్పడి ప్రచారం నిర్వహించాయి. సింగరేణి వ్యాప్తంగా ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం, భూపాలపల్లి, పెద్దపల్లి, మంచిర్యాల, ఆసిఫాబాద్ జిల్లాలో విస్తరించి ఉన్న కొత్తగూడెం, మణుగూరు, ఇల్లందు, భూపాలపల్లి, ఆర్జీ-1, ఆర్జీ-2, ఆర్జీ-3, అడ్రియాల, శ్రీరాంపూర్, మందమర్రి, బెల్లంపల్లి డివిజన్ లలో సమ్మె ప్రభావం కానవచ్చింది. సమ్మె మూలంగా ప్రతి రోజు వచ్చే సుమారు 1.90 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి నష్టంతో పాటు కార్మికుల వేతనాలు సుమారు రూ.13 కోట్లు నష్టపోవడంతో పాటు కంపెనీ కి సుమారు రూ.76 కోట్ల నష్టం వాటిల్లినట్లు తెలిసింది. సమ్మె తో ఓపెన్ కాస్ట్ లలో భారీ ఎత్తున డంపర్లు, షావల్స్, భారీ వాహనాలు ఎక్కడిక్కడే నిలిచిపోయాయి. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు భారీ బందోబస్తు నిర్వహించారు.

# జగిత్యాల జిల్లా అభివృద్ధికి ప్రత్యేక కృషి

(మొదటి పేజీ తరువాయి)

సత్యప్రసాద్ పాల్గొన్నారు. సాగునీరు, తాగునీరు, విద్యా, వైద్యము, వ్యవసాయము పౌరసరఫరాలు, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ శాఖ,రోడ్లు భవనాల శాఖ ధర్మపురి లక్ష్మీనరసింహస్వామి ఆలయం, కొండగట్టు ఆంజనేయ స్వామి ఆలయ అభివృద్ధితో పాటు వివిధ అంశాలపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ 2027 సంవత్సరంలో ధర్మపురి క్షేత్రంలో గోదావరి పుష్కరాలు జరగనున్నాయని, వీటిని అద్భుతంగా నిర్వహించేందుకు కృషి చేస్తామన్నారు. పుష్కరాల్లో భాగంగా ఇప్పటినుంచే ధర్మపురి క్షేత్రాన్ని అద్భుతంగా తీర్చిదిద్దేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ధర్మపురిని ఏ విధంగా అభివృద్ధి చేయాలనే అంశంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రుల సహకారంతో చర్చించి తగిన నిర్ణయం తీసుకుంటామన్నారు. జగిత్యాల జిల్లాలో అధిక శాతం మంది వ్యవసాయ రంగంపైనే జీవిస్తున్నారని, రైతులకు సాగునీరు విషయంలో ఎలాంటి ఇబ్బందులు రాకుండా ఇరిగేషన్ అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సూచించారు. అదేవిధంగా తాగునీటి విషయంలోనూ ప్రజలు ఇబ్బందులు పడకుండా జాగ్రత్త పడాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. వ్యవసాయ సీజన్ కాబట్టి గ్రామాల్లో యూరియా కొరత లేకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. జగిత్యాల జిల్లాను అన్ని రంగాల్లో ముందు ఉంచుతానని, అధికారులు సహకరించాలని పేర్కొన్నారు. అధికారులు బాధ్యతయుతంగా విధులు నిర్వర్తిస్తూ పేదలకు అండగా నిలవాలని, అర్హులైన పేదలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా చూడాలని సూచించారు.. అభివృద్ధి విషయంలో ప్రజా సమస్యల పరిష్కారం విషయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులతో మాట్లాడి నిధులు తెచ్చే బాధ్యత తాను తీసుకుంటానని పేర్కొన్నారు. ప్రభుత్వపరంగా జిల్లా అభివృద్ధికి ఏ విధంగా మేలు జరుగుతుందని అంశంలో తను ఎల్లప్పుడూ ముందుంటానని, ఆ విధంగా ఆలోచించి జిల్లాను అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు చేస్తానని పేర్కొన్నారు. గతంలో కరీంనగర్ ఉమ్మడి జిల్లా జడ్పీ చైర్మన్గా పనిచేసిన అనుభవం ఉన్న నేపథ్యంలో తన శాఖకు వన్నెతెచ్చే విధంగా పనిచేస్తానని తెలిపారు. జిల్లాలో ఎస్సీ ఎస్టీ మైనార్టీ దివ్యాంగుల సంక్షేమానికి ప్రత్యేకంగా కృషి చేస్తానని చెప్పారు. జగిత్యాల లో నూతన డిగ్రీ కాలేజ్, స్టడీ సర్కిల్ నిర్మాణానికి నిధులు మంజూరు చేయించేందుకు తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. జిల్లాలో ప్రభుత్వ పథకాలు 100కు 100% అమలు చేయడంలో అధికారులు బాధ్యతయుతంగా పనిచేయాలని ఆదేశించారు. ప్రభుత్వ లక్ష్యానికి అనుగుణంగా నిబంధనల మేరకు పనిచేయాలని నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే తగిన చర్యలు తీసుకుంటామన్నారు. జిల్లాలో రైతులకు ప్రజలకు ఎక్కడా ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అధికారులు అప్రమత్తంగా ఉండాలని, ఏ సమస్య వచ్చినా జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకురావాలని మంత్రి ఆదేశించారు. ఈ సమావేశంలో జగిత్యాల కోరుట్ల ఎమ్మెల్యేలు డాక్టర్ సంజయ్ కుమార్ కల్వకుంట్ల సంజయ్ ఎమ్మెల్సీ ఎల్ రమణ జగిత్యాల జిల్లా అదనపు కలెక్టర్ బిఎస్ లతా, ఆర్డిఓ మధుసూదన్ జిల్లా స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# వేములవాడ అభివృద్ధికి శ్రీకారం

**సూర్య, వేములవాడ**

వెనుకబడిన వేములవాడ అభివృద్ధికి కృషి చేస్తున్నట్లు రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పేర్కొన్నారు. బుధవారం వేములవాడ పట్టణంలోని 19,20,21, 22, వార్డుల్లో 54 లక్షలతో సైడ్ డ్రైన్, సీసీ రోడ్లు సీసీ కల్వ ర్టుల నిర్మాణనికి రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ శంకుస్థాపన చేశారు. వారు మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వంలో ప్రజ లకు కనీస మౌలిక వసతులు కల్పిం చడం లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు. గుడి చెరువులో, మూల వాగులో మురికి నీరు కలవకుండా చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు.. రెండు సార్లు రాజన్న దేవస్థాన ఛైర్మెన్‌గా పని చేసి, రాజన్న ఆలయ అభివృద్ధి విస్తరణ చేయడం నా పూర్వ జన్మ సుకృతంగా భావిస్తున్నానట్లు తెలిపారు. గత ప్రభుత్వం ఏటా వంద కోట్లు ఇస్తామని రాజన్న భక్తలను మోసం చేసిందని, ప్రతి శివరాత్రి ఉత్సవాలు సందర్భంగా రంగు రంగుల బ్రోచర్లతో రాజన్న భక్తులను మోసం చేసిందని తెలిపారు. గతంలో తండ్రి కొడుకులు ఎమ్మెల్యే పదివిని తమ హెూదకు చింగ్డ వరి పరపతి పెంచుకోవడం కోసం వాడుకున్నారే తప్ప ప్రజా సేవ చేయాలని కాదన్నారు. ప్రజా ప్రాంతంలో రాష్ట్రంతో పాటు వేములవాడ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో తీసుకెళ్తానని పేర్కొన్నారు. ఆలయ అభివృద్ధి విషయంలో ఎవరు ఎలాంటి సలహాలు సూచనలు ఇచ్చిన తీసుకొని ముందుకు పోతున్నామన్నారు. ఎన్నికలప్పుడు రాజకీయాల చేస్తాం కానీ అభివృద్ధి విషయంలో కాదన్నారు. గత ప్రభుత్వం పెట్టిన ఒక్క పథకాన్ని కూడా రద్దు చేయకుండా వాటిని కొనసాగిస్తూ నూతన పథకాలను అమలు చేస్తున్నామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన మాట మేరకు మహిళ తల్లులకు ఉచిత బస్సు ప్రయాణం,500 కు సిలిండర్,10 లక్షల అరోగ్య శ్రీ,పది సంవత్సరాలుగా పేద ప్రజలు ఎదురు చూస్తున్నా ఇందిరమ్మ ఇల్లు, నూతన రేషన్ కార్డులను మంజూరు చేసినట్లు తెలిపారు.

**- ఇందిరమ్మ ఇండ్ల పరిశీలన**

పట్టణంలోని సుభాష్ నగర్‌లో నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇండ్లను ప్రభుత్వ విప్ పరిశీలించారు. సందర్భంగా లబ్ధిదారులతో మాట్లాడారు. ఇందిరమ్మ రాజ్యంలో పేద ప్రజల సొంత ఇంటి కల నెరవేరుతుందని లబ్ధిదారులు సంతోషం వ్యక్తం చేశారు.రాబోవు రోజుల్లో ఏ ఎన్నిక వచ్చిన మీ మద్దతు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వానికి అందజేయాలని పిలుపునిచ్చారు. అందరి ఆలోచనలకు అనుగుణంగా వేములవాడ పట్టణాన్ని అభివృద్ధి పథంలో తీసుకెళ్తానని తెలిపారు.


నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
రాజన్నసిరిసిల్ల
గురువారం 10 జూలై 2025 

## యువకులు గంజాయి కి బానిసై భవిష్యత్తు పాడుచేసుకోవద్దు

**-ఎస్సై సిరిసిల్ల అశోక్**

**సూర్య, ఇల్లంతకుంట**

యువకులు గంజాయికి అలవాటు పడి వారి చదువును వదిలి వారి బంగారు భవిష్యత్తును పాడు చేసుకోవద్దని ఎస్సై సిరిసిల్ల అశోక్ అన్నారు.బుధవారం పోలీస్ స్టేషన్లో ఎస్సై మాట్లాడుతూ మండల కేంద్రంతో పాటు,పలు గ్రామాల్లో గంజాయి సరఫరా చేస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.వర్షాలు గత కొన్ని రోజులుగా కురవడం వల్ల వాహన దారులు హెల్మెట్ ధరించాలని సూచించారు. వర్షకాలంలో గుంతల్లో నీరుతో గుంతలు ఏర్పడక పడి పోవడం వల్ల ప్రమాదాలు జరిగే అవకాశం వుంటాయన్నారు.వాహన దారులు




తప్పకుండా హెల్మెట్ ధరించాలని,తల్లి దండ్రులు తమ పిల్లలకు సెల్ ఫోన్ లు ఇవ్వకుండా చూసుకోవాలన్నారు.10వ తరగతి నుంచి ఇంటర్, డిగ్రీ చదువుతున్న విద్యార్థులు ఫోన్లో ఆన్లైన్ యాప్ లు డౌన్లోడ్ చేసి బెట్టింగ్ లకు పాల్పడుతున్నట్లు, వారి పై దృష్టి సారించాలన్నారు.విద్యార్థులు చదువుకునే విధంగా చూసుకోవాలని, ద్విచక్ర వాహనాలను మైనర్లకు ఇవ్వవద్దని కోరారు. లైసెన్స్, ఇన్సూ రెన్స్ తో పాటు హెల్మెట్ ధరించేలా చూసుకో వాలన్నారు. ప్రమాదం జరిగినట్లయితే అన్ని విధాలా పత్రాలు కలిగి వుంటేనే ఇన్సూరెన్ వర్తించదని తెలిపారు.ప్రతి రోజు పోలీసులు పెట్రోలింగ్ నిర్వహించనున్నట్లు, ట్రిపుల్ రైడింగ్, మద్యం సేవించి వాహనాలు నడిపిన వారిపై కేసులు నమోదు అవుతాయని తెలిపారు. ప్రభుత్వమే ఇందిరమ్మ ఇళ్లకు ప్రభుత్వం రెవెన్యూ శాఖ ద్వారా ఇసుక సరఫరా చేస్తుందని, కొంతమంది ట్రాక్టర్ల యాజమానులు పక్కదారి పట్టిస్తున్నట్లు సమాచారం వుందని, వారిపై చర్యలు తప్పవన్నారు.

## చదువుతో పాటు క్రీడాల్లో రాణించాలి

**- ఎస్సై.సిరిసిల్ల అశోక్**

**- క్రీడలకు సీనియర్ క్రీడాకారుడు ప్రోత్సాహం**

**సూర్య ఇల్లంతకుంట**



విద్యార్థులు చదువుతో పాటు క్రీడాల్లో రాణించాలని ఎస్సై సిరిసిల్ల అశోక్ అన్నారు. బుధవారం మండలంలోని రహీంఖాన్ పేట ఆదర్శ పాఠశాలలో క్రీడలను ప్రోత్సహించాలనే ఉద్దేశ్యంతో విద్యార్థులకు క్రీడల సామాగ్రి ని అందించేందుకు రహీంఖాన్ పేట గ్రామస్తుడు సీనియర్ క్రీడాకారుడు, పోలీస్ కానిస్టేబుల్ గడ్డమీది శ్రీనివాస్ క్రీడా దుస్తులను వితరణగా ఇవ్వగా ఎస్సై చేతులమీదుగా విద్యార్థులకు పంపిణీ చేశారు.అనంతరం ఈ సందర్భంగా క్రీడలతో మానసిక ఉల్లాసం తో పాటు క్రీడలతో పోటీతత్వం అలవరుస్తూ,ఉపాధికి బాటలు వేస్తూ భవిష్యత్తు నిర్ణయిస్తుందని తెలిపారు. సీనియర్ క్రీడాకారుడు గడ్డమీది శ్రీనివాస్ మాట్లాడుతూ క్రీడలను ప్రోత్సహించేందుకు క్రీడా సామాగ్రిని, అందుకానుగుణంగా ఎలాంటి సహాయ సహకారాలు అందించడంలో ముందుంటానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ గంగాధర్,వైస్ ప్రిన్సిపాల్ రాజశేఖర్,పిడి మామిడి శ్రీనివాస్,ఉపాధ్యాయులు గుండా పర్శరాం, బొల్లం రవి,నాగుల సాయి ప్రసాద్,గుడిసె శేఖర్,జెట్టి అజయ్ ,గుడిసె అభి,పల్లె వంశీ పాల్గొన్నారు.

## అభివృద్ధిని చూసి ఓర్వలేకనే విమర్శలు

**- కరీంనగర్ పార్లమెంట్ కో కన్వీనర్ కనమేని చక్రధర్ రెడ్డి**



**సూర్య గంభీరావుపేట**

అభివృద్ధిని చూసి ఓర్వలేకనే కాంగ్రెస్ ప్రభుత్వం పై విమర్శలు చేస్తున్నారని కరీంనగర్ పార్లమెంటు కో కన్వీనర్ కనిమేని చక్రధర్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం గంభీరావుపేట మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు తెలంగాణ రాష్ట్రంలో బిఆర్ఎస్ ప్రతిపక్ష పార్టీ నేతలు ప్రభుత్వంపై విమర్శలు చేయడం తప్ప సలహాలు ఇచ్చే ఆలోచన లేదని, భారత రాజ్యాంగం సృష్టించిన రాష్ట్ర అసెంబ్లీ ను ప్రతిపక్ష పార్టీ నేతలు కించపరుస్తున్నారని అన్నారు. ప్రతిపక్ష పార్టీ హోదాలో అసెంబ్లీకి రాకుండా ఆయా వేదికలపై మాట్లాడుతూ ప్రభుత్వంపై కేటీఆర్ బురద చల్లడం సిగ్గుచేటు అన్నారు. అసెంబ్లీకి రాకుండా ప్రభుత్వంపై బిఆర్ఎస్ నేతలు విషం చిమ్మడం సరికాదని, రాష్ట్రంలో అధికారం చేపట్టిన కాంగ్రెస్ ప్రభుత్వం 18 నెలల కాలంలో మేనిఫెస్టోలో పెట్టిన పథకాలను దశలవారీగా అమలు చేస్తుందన్నారు. గత ప్రభుత్వం 10 ఏళ్లపాటు అధికారంలో ఉండి నేతలు కోట్లు కోట్లు కూడా పెట్టుకుని రాష్ట్రాన్ని ఆర్థిక సంక్షోభంలో నెట్టారని దుయ్యబట్టారు. అలాంటి ఆర్థిక లోటును అధిగమిస్తూ సబండ వర్గాల సంక్షేమమే లక్ష్యంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంక్షేమ పథకాలు అందిస్తున్నారని అన్నారు. ప్రజా పాలనలో భాగంగా భారతదేశంలో ఎక్కడ లేని విధంగా అర్హులైన వారందరికీ సన్నబియ్యంను అందిస్తున్న ఘనత కాంగ్రెస్ ప్రభుత్వం దేనినే నని కొనియాడారు. ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన ప్రకారం ప్రతి రైతుకు ఎకరాకు రూ. 12వేలు చొప్పున రైతు భరోసాను పూర్తిస్థాయిలో వానాకాలం సాగుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అందించారని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు కొమిరిశెట్టి తిరుపతి , ప్రధాన కార్యదర్శి మూల రామచంద్ర రెడ్డి, ఫ్యాక్స్ డైరెక్టర్ అంజిరెడ్డి ఏఎంసి డైరెక్టర్ రాజనర్సు నాయకులు గౌరీ శంకర్ ఓరగంటి నర్సింలు ఉమర్ అలీ భూమరాజం రాఘవేంద్రారెడ్డి ఇట్లా వెంకటి రాజు గౌడ్ లచ్చయ్య నుశ్రాతుల్ల హుస్సేన్ యదుల్ లక్ష్మీనారాయణ గౌడ్ రాజశేఖర్ రాజిరెడ్డి లక్ష్మణ్ ప్రవీణ్ ప్రసాద్ నాంపల్లి తదితరులు పాల్గొన్నారు.

## ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు

**సూర్య, బోయినపల్లి..**

బోయినిపల్లి - కొదురుపాక దారి లో ఉన్న రెండు లో లెవల్ కల్వర్టులను కలెక్టర్, ఎమ్మెల్యే పరిశీలించారు. ప్రయాణికులకు ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు చేపట్టాలని అధికారులకు ఆదేశించారు.



మండలంలోని అన్ని గ్రామాల్లో పారిశుద్ధ్య నిర్వహణ సక్రమంగా నిర్వహిస్తూ, పిచ్చి మొక్కలను తొలగించాలని ఎంపీడీఓను ఆదేశించారు.

## రైతు బజార్ ను వినియోగించుకోవాలి

**-జిల్లా వ్యవసాయ అధికారి అఫ్జల్ బేగం**

**-కలెక్టర్ ఆదేశాలతో కూరగాయల వ్యాపారులకు షెడ్ల నిర్మాణం**

**-కూరగాయలు, మాంసం, చేపల షాపులు తరలింపు**

**సూర్య రాజన్న సిరిసిల్ల**



సిరిసిల్ల పట్టణంలోని బతు కమ్మ ఘాట్ రైతు బజార్ ను కూరగాయలు, మాంసం, చేపల విక్రయ దారులు వినియోగించు కోవాలని బుధవారం జిల్లా వ్యవసాయ అధికారి అఫ్జల్ బేగం ఒక ప్రకటనలో తెలిపారు.జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు కూరగాయల వ్యాపారులను బతుకమ్మ ఘాట్ రైతు బజార్ లోకి తరలిం చేందుకు అవసరమైన షెడ్ల నిర్మాణం చేస్తున్నామని, అదేవిధంగా ఈ రైతు బజార్ లోకి మటన్ షాపులు, మాంసం షాప్ లు, చేపల విక్రయం షాపులు సైతం తరలించాలని, ఎవరు కూడా రోడ్డు పక్కన అమ్మకూడదని అన్నారు.బతుకమ్మ ఘాట్ రైతు బజార్ ను జిల్లాలోని వినియోగదారులు, ప్రజలు ఈ విషయాన్ని గమనించి వాడుకోవాలని జిల్లా వ్యవసాయ అధికారి ఈ ప్రకటనలో పేర్కొన్నారు.

### మైసమ్మ తల్లి సేవలో బీఆర్ఎస్ నేత చల్మెడ, ఏనుగు మనోహర్ రెడ్డి

**సూర్య, వేములవాడ**



వేములవాడ పట్టణంలోని సుభాష్ నగర్ గల్లీ మైసమ్మ బోనాల పండుగకు బుధవారం బిఆర్ఎస్ పార్టీ వేములవాడ నియోజకవర్గ ఇన్చార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు, సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి హాజరై ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా చల్మెడ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం సుభాష్ నగర్ లో గల్లీ మైసమ్మ అమ్మవారికి వార్డు ప్రజలు అందరూ కలిసి బోనాల పండుగ నిర్వహించడం ఆనవాయితీగా వస్తుందని, వారి కుటుంబాలు ఆయురారోగ్యాలతో సంతోషంగా ఉండాలని అమ్మవారిని వేడుకున్నామన్నారు. ఈ వేడుకలో మాజీ సెస్ డైరెక్టర్ రామతీర్థపు రాజు, మాజీ కౌన్సిలర్లు నిమ్మశెట్టి విజయ్, సిరిగిరి చందు, నరాల శేఖర్, గోలి మహేష్, ముద్రకోల వెంకటేశం, నాయకులు నరాల దేవేందర్, నీలం శేఖర్, కొండ నర్సయ్య, చింతలటానం నవీన్, వాసాల శ్రీనివాస్, వెంకట్ రెడ్డి, మల్లేశం, గోస్కుల రవి, మంతె సందీప్, గోపు మధు, బియ్యాల ప్రమోద్, తదితరులు ఉన్నారు.

## మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి

**-వి వో ఏ మొకానపెల్లి అంజలి-దేవరాజు**

**సూర్య చందుర్తి**




చందుర్తి మండలం కిష్టంపేట గ్రామం లో బుధవారం గ్రామపంచాయతీ కార్యాలయం ఎదుట ఇందిరా మహిళ శక్తి సంబరాలు ఘనంగా నిర్వహించారు.ప్రభుత్వం అందిస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకోని మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని కిష్టంపేట వి వో ఏ మొకానపెల్లి అంజలి-దేవరాజు అన్నారు.ప్రభుత్వాలు మహిళల ఆర్థిక స్వావలంబనకు అనేక పథకాలు తీసుకొచ్చిందని, స్వయం ఉపాధి, బ్యాంకు లింకేజి రుణాలు, వడ్డీ లేని రాయితీ రుణాలు, ఆర్టీసీ బస్సు ల కోసం పెట్టుబడి, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ద్వారా పాఠశాలల మరమ్మతు చేయడంతో పాటు పలు కార్యక్రమాలు మహిళల ద్వారానే చేపడుతుందన్నారు. ఈ అవకాశాలు వినియోగించుకోని ఆర్థికంగా ఎదగాలన్నారు.ఈ కార్యక్రమం లో కిష్టంపేట గ్రామ పంచాయతీ కార్యదర్శి పర్శరాములు,వి వో అధ్యక్షురాలు ఉగిలే జోష్ణ-ప్రభాకర్, గ్రామ మహిళా సంఘం సభ్యులు, పాల్గొన్నారు.

### దేశం కోసం పనిచేసే విద్యార్థి సమస్త అఖిల భారతీయ విద్యార్థి పరిషత్

**- మండలంలో ఘనంగా ఏబీవీపీ ఆవిర్భవ దినోత్సవ వేడుకలు**

**సూర్యముస్తాబాద్**



ముస్తాబాద్ పట్టణంలో బుధవారం 77వ అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ జాతీయ విద్యార్థి దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు.స్వామి వివేకానంద చిత్రపటా నికి పూలమాలలు వేసి,జెండా ఆవిష్కరించారు.విద్యార్థుల సమస్యలపై నిరం తరం పోరాటం చేస్తూ ఈ రోజు ప్రపంచంలోనే అతిపెద్ద విద్యార్థి సంస్థగా అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ఆవిర్భవించిందని రాష్ట్ర నాయకులు ఫణి కిషోర్ అన్నారు.విద్యార్థుల సమస్యలే కాకుండా విత్తులు సంభవించినప్పుడు ముందుండటంతో పాటు దేశ పునర్ నిర్మాణంలో భాగస్వామ్యం అవుతున్న ఏకైక విద్యార్థి సంస్థ అన్నారు.ఈ కార్యక్రమంలో ముస్తాబాద్ మండల కన్వీనర్ బండారి రాజేష్,మండల కాలే కన్వీనర్ గంప విష్ణు,ఎస్ ఎఫ్ డి కన్వీనర్ బట్టు రామ్ చరణ్,టౌన్ సెక్రటరీ సిందే అరుణ్, పూర్వ కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.



నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

జగిత్యాల

గురువారం 10 జూలై 2025 4


## మహిళల ఆర్థిక ప్రగతికోసం ఇందిరా మహిళా శక్తి సంబురాలు

**- జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ అధికారి రఘువరన్**

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మహిళా సంఘాల ఆర్థికభివృద్ధి కోసం పలు బృహత్తరమైన పథకాలు అందిస్తున్నది అట్టి పథకాలను మహిళలు అందుకొని అభివృద్ధి చెందాలని జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ అధికారి రఘువరన్ అన్నారు. బుధవారం రూరల్ మండలం అంతర్గం గ్రామంలో శ్రీ మంజునాథ విజేత గ్రామ సమాఖ్య ల ఆధ్వర్యంలో ఇందిరా మహిళా శక్తి సంబురాలు కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఇట్టి కార్యక్రమం లో రఘువరన్ మాట్లాడుతూ మహిళా సంఘాలలో ఇంకా చేరని వారు ఉంటే వారిని గుర్తించి సంఘంలో చేర్పించాలని, కిషోర బాలికలు అంటే 16సంవత్సరాల నుండి 18సంవత్సరాలు ఉన్న వారిని కిషోర బాలికల సంఘంలో చేర్పించాలని, 60సంవత్సరాలు దాటిన వృద్ధ మహిళలను కూడా ప్రత్యేక సంఘంలో చేర్పించాలని, అలాగే సదరెమ్ ధ్రువీకరణ పత్రం ఉన్న దివ్యంగుల సంఘాలు ఇలా నాలుగు రకాల సంఘాలుగా ఏర్పాటు చేయాలని అన్నారు.ప్రభుత్వం వడ్డీ లేని రుణాలు, మైక్రో ఎంటర్ ప్రైజెస్, ఫుడ్ ప్రాసెస్ యూనిట్లు, పాడి గేదెలు ఇతర పలు రకాల యూనిట్ల ఏర్పాటు కోసం మహిళలకు రుణాలు అందివ్వడం జరుగుతుందని, అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీ లు, దుస్తుల తయారీ, ఆర్టీసీ బస్సులు అద్దెకి ఇప్పించడం, సోలార్ విద్యుత్ ప్లాంట్ల ఏర్పాటు ఇలా పలు రకాల యూనిట్లను ఏర్పాటు చేసి ప్రోత్సహిస్తున్నదని అన్నారు. ఈ సందర్భంగా గ్రామంలో పలువురు మహిళలు వారి యూనిట్లతో రాణిస్తూ ఆదర్శంగా నిలిస్తున్న వారిని సన్మానించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో మండల ఏపియం వోదెల. గంగాధర్, సిసి. పి.గంగారాం, వి. ఓ ఏ. లు విజయ, పావని, అధ్యక్షురాళ్లు బి. మానస, వి. రామదేవి మహిళా సభ్యులు తదితరులు హాజరయ్యారు.

### టిఆర్ఎస్ సీనియర్ నాయకుడిని పరామర్శించిన

## చొప్పదండి మాజీ ఎమ్మెల్యే సుంకే రవిశంకర్

**సూర్య మల్యాల**



మండలంలోని పోతారం గ్రామానికి చెందిన టిఆర్ఎస్ సీనియర్ నాయకుడు బలినేని కోటేశ్వరరావు తండ్రి రాజేశ్వరరావు అనారోగ్యం తో మృతి చెందగా ఈ విషయం తెలుసుకున్న చొప్పదండి మాజీ ఎమ్మెల్యే సుంకే రవిశంకర్ బుధ వారం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు ఆయన వెంట మాజీ జెడ్పిటిసి రామ్మోహన్రావు బిఆర్ఎస్ నాయకులు తదితరులు ఉన్నారు

### మండలంలోని పలు బాధిత కుటుంబ సభ్యులను

## పరామర్శించిన ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

**సూర్య మల్యాల**



మల్యాల మండల కేంద్రా నికి చెందిన జడ గణేష్ ఇటీవల రోడ్డు ప్రమాదం లో మృతి చెందగా విషయం తెలుసుకున్న చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం బుధవారం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి 5 వేల రూపాయల ఆర్థిక సాయం అందజేశారు అలాగే రోడ్డు ప్రమాదంలో మరణించిన దయ్యాల రాజ్ కుమార్ కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు మండల కేంద్రానికి చెందిన విరబత్తిని కమలమ్మ అనారోగ్యంతో బాధపడుతున్న ఆమెను అలాగే ముత్యంపేట గ్రామానికి చెందిన కందరి రమణ రెడ్డి ఇటీవల పాముకాటుకు గురైన వారిని పరామర్శించారు. ఈ కార్యక్రమంలో పార్టీ అధ్యక్షులు ఆనంద రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ బత్తిని శ్రీనివాస్ గౌడ్ మల్లేశ్వరి, దారం ఆదిరెడ్డి, వెల్మ లక్ష్మారెడ్డి జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ముత్యం శంకర్ గౌడ్ మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు శనిగారపు తిరుపతి, మ్యాక లక్ష్మణ్ , కంచర్ల లక్ష్మణ చారి, సొంత ప్రకాష్ రెడ్డి, నక్క అనిల్, ఎండి ఇమామ్, జాఫర్ , వీర బత్తిని ప్రతాప్ , వంశీ, కటకం వినయ్ ,బాబు, దూడం రామాంజనేయులు, బట్టు విజయ్, మల్లేశం, కొక్కుల నాగభూషణం, గంగారెడ్డి, నాగులపేట సంజీవ్, రామగిరి మురళి, తదితరులు పాల్గొన్నారు

## స్థానిక సంస్థ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పని చేయాలి

**-మండల బిజెపి పార్టీ అధ్యక్షుడు మారుతి**

**సూర్య - కథలాపూర్**



రాబోవు స్థానిక సంస్థ ఎన్నికల్లో బిజెపి శ్రేణులు గెలుపే లక్ష్యంగా పని చేయాలని మండల పార్టీ అధ్యక్షుడు మల్యాల మారుతి అన్నారు. మండల కేంద్రంలోని బిజెపి పార్టీ కార్యాలయంలో బుధవారం సీనియర్ నాయకులతో సమావేశమై మాట్లాడారు. గ్రామాల్లో కేంద్ర ప్రభుత్వం విడుదల చేసిన అభివృద్ధి నిధులను ఇంటింటికీ వెళ్లి ప్రజలకు వివరించాలని కోరారు. కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ జన్మ దినంను పురస్కరించుకొని కరీంనగర్ పార్లమెంటు పరిధిలో ప్రధాన మంత్రి మోది కానుకగా పక్క ప్రణాళికతో పదవ తరగతి చదువుతున్న అన్ని పాఠశాలల విద్యార్థులకు సైకిల్ పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు కోడిపెల్లి గోపాల్ రెడ్డి, మాజీ మండల అధ్యక్షులు కంటే సత్యనారాయణ, సీనియర్ నాయకులు రాచమడుగు వెంకటేశ్వర్ రావు, ఎడమల వినోద్ రెడ్డి, బద్రి సత్యం, గాంధారి శ్రీనివాస్, బండ అంజయ్య, నరెడ్ల రవి, యాటకర్ల అశోక్, ధర్మపురి జలందర్, కథలాపూర్ మహేష్, అల్గొట్ ప్రమోద్,గట్ల అంజయ్య, కాసోజీ ప్రతాప్,గంగాధర్, నారాయణ,రాజేష్, లింగం, భూమయ్య తదితరులు ఉన్నారు.

## సాయి జీనియస్ హైస్కూల్లో బోనాల ఉత్సవాలు

**సూర్య కోరుట్ల టౌన్**



కోరుట్ల పట్టణంలోని భీముని దుబ్బలో గల సాయి జీనియస్ ఉన్నత పాఠశాలలో బుధవారం ఆషాఢ మాసంలో జరుపుకొనే బోనాలను పాఠశాల యాజమాన్యం,విద్యార్థులు,ఉపాధ్యాయులతో కలిసి అత్యంత భక్తి శ్రద్ధలతో వేడుకలను జరుపుకున్నారు. పాఠశాలలో అమ్మవారికి బోనాలు నైవేద్యం వండి బోనాలను అలంకరించి ఉపాధ్యాయులు,విద్యార్థులు ఊరేగింపుగా వెళ్లి అమ్మవారికి బోనము సమర్పించి అందరిని చల్లగా చూడాలని అమ్మవారిని వేడుకున్నారు.ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ చౌకే రమేష్ మాట్లాడుతూ తెలంగాణలో అనాదిగా వస్తున్న ఆచార వ్యవహారాలు బోనాల ప్రత్యేకతను విద్యార్థులకు వివరించారు.అనంతరం పాఠశాల ప్రిన్సిపాల్ చౌకె సుధా మాట్లాడుతూ అంతరించిపోతున్న మన సంస్కృతి, సంప్రదాయాలను మరవకూడదని వాటిని కాపాడవలసిన బాధ్యత మనపై ఉన్నదని విద్యార్థులకు సూచించారు.ఈ సందర్భంగా విద్యార్థులు సాంస్కృతి కార్యక్రమాలు పలువురిని ఆకట్టుకున్నాయి.ఈ బోనాలు ఉత్సవాల్లో పాఠశాల ఉపాధ్యాయులు,విద్యార్థులు తల్లిదండ్రులు అత్యంత ఉత్సాహంగా పాల్గొన్నారు.

## శ్రీ గాయత్రి స్కూల్లో బోనాల పండుగ

**సూర్య పెగడపల్లి**



మండలం లోని బతికేపల్లి గ్రామంలో శ్రీ గాయత్రి స్కూల్ లో ఆషాఢ మాసం సందర్భంగా బోనాల పండగ,గోరింటాకు ఉత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు పులి వేషాలు, పోతు రాజుల వేషాలతో అలరించారు.మహిళ టీచర్లు కొత్త కుండలో బోనం వండి పూజలు నిర్వహించారు.అనంతరం మహిళలు,మహిళ టీచర్లు గోరింటాకు పండగ నిర్వహించారు. ఈ సంధర్భంగా కరస్పాండెంట్ రవి మాట్లాడుతూ మన సంస్కృతి,సంప్రదాయాల గురించి విద్యార్థులకు చిన్నతనం నుంచి పిల్లలకు తెలియజేయాలని, అప్పుడే వారికి మన సంప్రదాయాల పట్ల గౌరవం పెరుగుతుందని అన్నారు.అనంతరం ఆషాఢ మాసం విశిష్టత ను గోరింటాకు వల్ల కలిగే ప్రయోజనాలను విద్యార్థులకు వివరించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ వడుకపురం రవి,పాఠశాల ప్రిన్సిపాల్ విమల,ఉపాధ్యాయులు రాకేష్,మమత,విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## రామకృష్ణ కళాశాలలో అలరించిన గోరింటాకు సంబరాలు

**సూర్య కోరుట్ల టౌన్.**



కోరుట్ల పట్టణంలోని రామకృష్ణ డిగ్రీ కళాశాలలో ఆషాఢ మాసం సందర్భంగా నిర్వహించిన గోరింటాకు సంబరాలు ఎంతగానో అలరించాయి.మన సాంప్రదాయం ప్రకారం ఆషాఢమాసంలో గోరింటాకు పెట్టుకుంటే ఎలాంటి వ్యాధులకు గురి కాకుండా ఆరోగ్యంగా ఉండవచ్చని,వర్షాకాలం ప్రారంభం లో వచ్చే వ్యాధులను తట్టుకునే శక్తి ఉంటుందని కళాశాల కరస్పాండెంట్ యాద రామకృష్ణ అన్నారు.ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ హరిప్రియ అంజయ్య గౌడ్,ప్రిన్సిపాల్ ప్రవీణ్ కుమార్,అధ్యాపక బృందం,అధిక సంఖ్యలో విద్యార్థినిలు పాల్గొన్నారు.

## లంబాడి పల్లెలో ఉచిత పశువైద్య శిబిరం



**సూర్య మల్యాల**

మల్యాల వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆధ్వర్యంలో బుధవారం లంబాడి పల్లి గ్రామంలో ఉచిత పశువైద్య శిబిరాన్ని మార్కెట్ కమిటీ చైర్పర్సన్ బత్తిని మల్లేశ్వరి శ్రీనివాస్ గౌడ్ ప్రారంభించారు ఈ సందర్భంగా పశువైద్యాధికారి డాక్టర్ రాజ్ కుమార్ నేతృత్వంలో డాక్టర్ కమలాకర్ డాక్టర్ రాకేష్ శ్రీనివాస్ అనిత మల్లేశం కిషోర్ ఆవులను గొర్రెలను పరీక్షించి వాటికి సంబంధించిన మందులు ఉచితంగా అందజేశారు ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ సెక్రటరీ వరలక్ష్మి సూపర్వైజర్ శ్రీదేవి డైరెక్టర్లు జలందర్ లింగన్న కాంగ్రెస్ నాయకులు గుర్రం వెంకన్న ముత్యాల నరసింహారెడ్డి చంద్రయ్య గంగారెడ్డి రైతులు తదితరులు పాల్గొన్నారు



నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com



# పేదలకు సన్నబియ్యం ఇచ్చిన ఏకైక రాష్ట్రం తెలంగాణ

**- పారదర్శకంగా ఇందిరమ్మ ఇళ్ల కేటాయింపు - బిల్లు ల కోసం ఎవరికి పైసలు ఇవ్వద్దు - పనిచేయకుంటే అధికారుల పై చర్యలు**

**- అర్హులైన అందరికీ రేషన్ కార్డులు - కార్యకర్తలు ప్రజా సమస్యలపై దృష్టి సారించాలి - ఇళ్లు రాని వారు నిరాశ పడొద్దు**

**- శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు**

**సూర్య - పెద్దపల్లి రూరల్**

ఎన్నికలలో ఇచ్చిన హామీ మేరకు దేశంలోనే తెలంగాణలో పేదలకు సన్నబియ్యం ఇస్తున్నామని, నిరుపేదలకు ఇందిరమ్మ ఇళ్లు అందించేందుకు కృషి చేస్తున్నామని శాసనసభ్యులు చింతకుంట విజయ రమణారావు అన్నారు. పెద్దపల్లి మండలం చీకురాయి, బోజన్నపేట, హనుమంతునిపేట గ్రామాల్లో కోటి 37 లక్షల పనులలో బాగంగా బుధవారం సీసీ రోడ్లు, డ్రైనేజీలు మరియు మహిళా శక్తి టైలరింగ్ సెంటర్ భవనం శంకుస్థాపనలు మరియు ప్రారంభోత్సవాలు చేసిన తదుపరి పలు గ్రామాలలో ఎమ్మెల్యే చింతకుంట విజయరమణా రావు ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్స్ పట్టాలను అందజేసి ముగ్గులు పోసి భూమి పూజ చేశారు . అనంతరం హనుమంతుని పేట లో ఏర్పాటు చేసిన వన మహోత్సవ కార్యక్రమంలో ఎమ్మెల్యే మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణ రావు మాట్లాడుతూ.. ప్రతి గ్రామంలో సీసీ రోడ్లు, డ్రైనేజీ లు నిర్మాణలు చెపట్టడం జరుగుతుందని, గ్రామాలను అభివృద్ధి చేయడంతో పాటు మౌళిక వసతులు కలిపించే విధంగా ముందుకు పోవడం జరుగుతుందని అన్నారు..తొమ్మిది రోజుల్లోనే రైతన్నల ఖాతాల్లో 9 వేల కోట్ల రూపాయలను రైతు భరోసా ద్వారా పెట్టుబడి సాయాన్ని అందించామని తెలిపారు. బీఆర్ఎస్ హయాంలో ప్రజలను నమ్మించి మోసం చేశారని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతన్న ఖాతాల్లో రైతు భరోసా కింద పెట్టుబడి సాయాన్ని జమ చేసిందని అన్నారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడిన వెంటనే రాష్ట్ర వ్యాప్తంగా 22 వేల 500 కోట్లతో మొదటి విడతలో 4 లక్షల 50 వేల ఇండ్లు మంజూరు చేసిందని, రాబోయే 3 సంవత్సరాలలో మొత్తం 20 లక్షల ఇందిరమ్మ ఇండ్లు నిర్మించాలనేది ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. నిరుపేదలకు పారదర్శకంగా ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేశామని, రాబోయే 3 సంవత్సరాలలో మరో



మూడు విడతలుగా ఇండ్లు ఇస్తామని అన్నారు. రైతన్నల కు 21 వేల కోట్ల రుణమాఫీ ఏకకాలంలో చేశామని తెలిపారు. గత పది సంవత్సరాలు రేషన్ కార్డుల కోసం ఎదురు చూశారు కాంగ్రెస్ ప్రభుత్వ అధికారంలోకి వచ్చిన వెంటనే అర్హులైన వారందరికీ రేషన్ కార్డులు మంజూరు చేయడం జరుగుతుందాని అలాగే దేశంలో ఎక్కడా లేని విధంగా పేదలకు రేషన్ ద్వారా సన్న బియ్యం పంపిణీ చేస్తున్నామని, సన్న వడ్లకు ప్రభుత్వం రూ. 500 బోనస్ అందిస్తుందని, గతం కంటే ఎక్కువగా పెట్టుబడి సహాయం రైతు భరోసా క్రింద రూ. 12000 ఎకరానికి అందిస్తున్నామని తెలిపారు. మహిళలకు ఆర్టీసీ బస్సులలో ఉచిత ప్రయాణం, ఆరోగ్యశ్రీ పరిధి రూ. 10 లక్షలకు పెంపు, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, రూ. 500 లకు గ్యాస్ సిలిండర్, సన్న రకం బియ్యం సరఫరా వంటి అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామని తెలిపారు. అర్హులైన ప్రతీ ఒక్కరికీ ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చి తీరుతామని హామీ ఇచ్చారు. పెద్దపల్లి జిల్లాకు రూ.38 కోట్లు సన్న వడ్లకు బోనస్ ఇస్తే, కేవలం పెద్దపల్లి నియోజకవర్గ రైతులకు రూ. 31 కోట్లు బోనస్ చెల్లించామని పేర్కొన్నారు. గ్రామాల్లో మౌళిక సదుపాయాల కల్పనకు పెద్ద ఎత్తున నిధులు కేటాయిస్తున్నామని పేర్కొన్నారు.

**ప్రైవేటుకు దీటుగా ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యం....**

పెద్దపల్లి ప్రభుత్వ దవాఖానలో నూతనంగా ఏర్పాటు చేసిన నవజాత శిశు కేంద్రం ద్వారా ఇప్పటి వరకు 100 మంది చిన్నారులకు మెరుగైన వైద్య సేవలు అందించడం జరిగిందని తెలిపారు. కార్పొరేట్ స్థాయి వైద్యం ప్రభుత్వం ఆసుపత్రి లో అందించడం జరుగుతుందని అన్నారు. ఆర్థోపెడిక్ సర్జరీ, జనరల్ సర్జరీ, ప్రసూతి సర్జరీలు ప్రతి ఒక్కరికి అందుబాటులో ఉన్నాయని ప్రజలు వినియోగించుకోవాలని సూచించారు.

**రైతులకు అండగా...**

ప్రభుత్వం సన్న వడ్లకు బోనస్ ప్రకటించడంతో సీడ్ కంపెనీలు వరి విత్తనాలు ఉచితంగా ఇవ్వడంతో పాటు ఆ పంట రైతు చేతికొచ్చే వరకు సీడ్ కంపెనీలే ఖర్చులు భరిస్తున్నాయని అన్నారు . అంతేకాకుండా గత సంవత్సరము కంటే రెండు వేల రూపాయలు కంపెనీలు పెంచడంతో రైతులకు ఎకరాకు 50 వేల రూపాయలు లాభం వస్తుందని అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి సన్న వడ్లకు బోనస్ పెంచడంతో సీడ్ కంపెనీలు కూడా రైతులకు లాభాలు చేయక తప్పడం లేదు అన్నారు. ఈ వేసంగిలో గుంట ఎండకుండా సాగునీరు అందించడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ శ్రీనివాస్, ఎంపీఓ ఫయాజ్ అలీ, హౌసింగ్ ఏఈ, మార్కెట్ చైర్మన్ ఈర్ల స్వరూప, మాజీ జడ్పీటీసీ బండారి రామూర్తి, మాజీ ఎంపీపీ సందనవేణి రాజేందర్, మార్కెట్ వైస్ చైర్మన్ కుర్ర మల్ల రెడ్డి, మాజీ కౌన్సిలర్లు నుగ్గిళ్ల మల్లన్న, భూతగడ్డ సంపత్, కదర్ల శ్రీనివాస్, కలవేణి మహేందర్, అర్కూరి సంతోష్,ముత్యాలు నరేష్, కారంగుల రమేష్, అంజన్ రావు, తిరుపతి రావు, గుజ్జుల కుమార్, తిరుపతి గౌడ్, శ్రీనివాస్, కుమార్, సదయ్య, రమేష్, లింగరావు, సుధాకర్ రావు, ఓదెల శ్రీనివాస్, సందీప్, మనోజ్, సంపత్ రావు, సుధాకర్ రావు మరియు మాజీ సర్పంచ్ లు, ఎంపీటీసీ లు మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు యూత్ కాంగ్రెస్ నాయకులు మరియు లబ్ధిదారులు మరియు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఎబివిపి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**సూర్య - సుల్తానాబాద్**



అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ 77వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా సుల్తానాబాద్ నగర శాఖ కార్యదర్శి మేరుగు సిద్ధార్థ ఆధ్వర్యంలో ఏబీవీపీ జెండా ఎగురవేసి ఆవిర్భావ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సిద్ధార్థ మాట్లాడుతూ జ్ఞానం, శీలం, ఏకత, పరిషత్ ప్రత్యేకత అనే నినాదంతో క్షణం క్షణం మా కణం కణం భారతమాతకే సమర్పణం అంటూ దేశంలో విద్యార్థి సమస్యలే కాకుండా, విపత్తులు సంబవించినప్పుడు కూడా ముందుంటూ దేశ పునరనిర్మాణంలో భాగస్వామ్యం అవుతున్న ఏకైక విద్యార్థి సంస్థ "అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ అని అన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు జాతీయ విద్యార్థి దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వినయ్ ప్రకాష్, కార్తీక్, సంజయ్, హరీష్, సాయి, వెంకటేష్, మహేష్, రాఘవ, విష్ణు, జస్వంత్, నిశాంత్, ప్రవీణ్, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## మొక్కలు మానవ మనుగడకు దోహదం

**-ఎంపీడీవో కొప్పుల శ్రీనివాస్**

**సూర్య - పెద్దపల్లి రూరల్**




మొక్కలు మానవ మనుగడకు దోహదం చేస్తాయని ఎంపిడివో కొప్పుల శ్రీనివాస్ అన్నారు. మండలం లోని హనుమంతునిపేట గ్రామంలో వన మహోత్సవంలో భాగంగా బుధవారం పాఠశాల ముందు మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రాణుల మనుగడకు ప్రకృతే ఆధారం, ఆ ప్రకృతిని కాపాడలంటే ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి ప్లాస్టిక్ భూతాన్ని , కాలుష్య రక్కసిని తరిమలని అన్నారు. పర్యావరణం లోని జీవరాశులన్నింటి మనుగడకు మొక్కలు కీలకమని అన్నారు. 1.5 మీటర్ పొడవు మొక్కలు నాటాలని , మండలంలో 90 వేల మొక్కలు ప్రతి గ్రామ గ్రామాన నాటే కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీ ఓ ఫయాజ్ అలీ, కార్యదర్శులు అశోక్, తదితరులు పాల్గొన్నారు.

## అంతర్జాతీయ సహకార సంవత్సర వేడుకలు

**సూర్య - పెద్దపల్లి రూరల్**



సహకార సంస్థల వల్ల సభ్యులకు అనేక ప్రయోజ నాలు ఉన్నాయని ఐక్య రాజ్య సమితి జనరల్ అసెంబ్లీ 2024లో 2025 అంతర్జా తీయ సంవత్సరంగా ప్రకటించింది. ఇందులో భాగంగా పెద్దపల్లి సహకార సంఘం ఆధ్వర్యంలో పెద్దపల్లి బాలికల జూని యర్ కళాశాలలో బుధవారం విద్యార్థినులకు మెరుగైన ప్రపంచ నిర్మాణానికి సహకార సంఘాల ఆవశ్యకతపై అవగాహణ కల్పించారు. జిల్లా సహకార అధికారి శ్రీమాల పాల్గొని మాట్లాడుతూ ప్రపంచ వ్యాప్తంగా స్థితిస్థాపకమైన, సమానమైన, స్థిరమైన సమాజం నిర్మాణంలో సహకార సంస్థలు కీలక పాత్ర పోషిస్తాయని వివరించారు. సహకార సంఘం ఆధ్వర్యంలో విద్యార్థిను లకు నోటు పుస్తకాలు, పెన్నులు అంగజేశారు. కార్యక్రమంలో జిల్లా ఇంటర్ నోడల్ అధికారి కల్పన, కాకతీయ సహకార సంస్థ శిక్షకులు శ్రీరామోజు వెంకటేశ్వర్లు, సహకార కేంద్ర బ్యాంకు మేనేజర్ నితిన్ రావు, సూపర్ వైజర్ సాగర్ రెడ్డి, కళాశాల ప్రిన్సిపాల్ రవీందర్ రెడ్డి, జిల్లా సహకార శాఖ అసిస్టెంట్ రిజిస్ట్రార్లు వెంకటేశ్వర్లు, శ్రీనివాస్, పెద్దపల్లి ప్రాథమిక సహకార సంఘం కార్యదర్శి మదన్ మోహన్, సిబ్బంది పాల్గొన్నారు.

## కమాన్ పూర్ మండలం లో ఎంపిటిసి స్థానాలు పెంచాలి

**సూర్య, సెంటినరీ కాలనీ**



కమాన్ పూర్ మండలం లోని ఎంపిటిసి స్థానాలను 12 కు పెంచాలని బిఆర్ఎస్ పార్టీ నాయకులు బొమ్మగాని అనిల్, గుర్రం లక్ష్మీ మల్లు బుధవారం ఎంపిడివో జి. లలితకి వినతి పత్రం అందజేశారు. కమాన్ పూర్ మండలంలోని 9 గ్రామ పంచాయతీ లకు గాను 7 ఎంపిటిసి స్థానాలు గత 20 సంవత్సరాల నుంచి ఉన్నాయని, జనాభా పెరుగుదల దృష్ట్యా, ప్రజల అవసరాల దృష్ట్యా, ప్రభుత్వం ద్వారా స్థానిక సంస్థల ఎన్నికల లోపు 10 నుండి 12 ఎంపీటీసీ స్థానాలకు పెంచాలన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు ఎలాబోయిన రాంమూర్తి, తోట రాజ్ కుమార్ లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్లపై కేజీ వీల్స్ తో ట్రాక్టర్...రూ.2000/- జరిమానా

**సూర్య, సెంటినరీ కాలనీ**



రోడ్లపై ట్రాక్టర్లు కేజీవీల్స్ తో తిరిగితే జరిమానా విధించడం జరుగుతుందని రామగిరి ఎంపీడీ వో బద్రి శైలజ రాణి హెచ్చరించారు. రామగిరి మండలం ఆదివారం పేట గ్రామ పంచాయతీ పరిధిలో గ్రామ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామాల్లో రహదారుల పైన ట్రాక్టర్ యజమానులు కేజీ వీల్స్ ట్రాక్టర్ తో తిరిగినట్లైతే భారీ జరిమానా విధించడం జరుగుతుందని తెలిపారు. ఈ విషయాన్ని ట్రాక్టర్ యజమానులు, రైతులు గమనించాలని పేర్కొన్నారు. రోడ్లపై కేజీవీల్స్ ట్రాక్టర్లు కనిపించినచో ప్రజలు మండల అధికారులకు సమాచారం అందించాలని, వారి వివరాలను గోప్యంగా ఉంచుతామని తెలిపారు. అనంతరం గ్రామ సందర్శనలో భాగంగా సందర్శిస్తున్న సందర్భం లో రోడ్డు పై తిరుగుతూ ఉన్న ఒక ట్రాక్టర్ ను పట్టుకుని రూ.2000/- జరిమానా విధించారు.

# బ్రిడ్జి పనులను త్వరితగతిన పూర్తి చేయాలి

**- చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, కలెక్టర్ సందీప్ కుమార్ ఝూ - విద్యాలయాలు, లో లెవెల్ బ్రిడ్జిల పరిశీలన**

**సూర్య బోయినిపల్లి..**

వేములవాడ – బోయినిపల్లి దారిలో స్తంభపల్లి గ్రామ శివారులో బ్రిడ్జి పనులను త్వరితగతిన పూర్తి చేయాలని చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, కలెక్టర్ సందీప్ కుమార్ ఝూ ఆదేశించారు. బోయినిపల్లి మండలంలోని స్తంభపల్లి గ్రామ శివారులో అసంపూర్తిగా నిలిచిన బ్రిడ్జి పనులను వారు బుధవారం కలిసి పరిశీలించారు. బ్రిడ్జి నిర్మాణ పనులు పూర్తి చేసి ప్రయాణికులకు అందుబాటులోకి తీసుకువచ్చేలా చూడాలని కాంట్రాక్టర్ కు సూచించారు. పనులు వేగవంతం చేసి, నిరంతరం పర్యవేక్షించాలని పంచాయితీ రాజ్ ఈఈ సుదర్శన్ రెడ్డిని ఆదేశించారు.





**- తరగతి గదులు నిర్మించాలి**

బోయినిపల్లి మండల కేంద్రంలోని కస్తుర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని కలెక్టర్ సందీప్ కుమార్ ఝూ, ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం పరిశీలించారు. పదవ తరగతి గదిని సందర్శించి, విద్యార్థులకు ప్రశ్నలు వేసి సమాధానాలు రాబట్టారు. కిచెన్, స్టోర్ రూమ్, మధ్యాహ్న భోజనం తయారీ తీరును పరిశీలించారు. విద్యార్థులకు అన్ని మౌలిక వసతులు, సదుపాయాలు కల్పించాలని సూచించారు. భవనం మొదటి అంతస్తులో రూ. 8 లక్షలతో రెండు తరగతి గదుల నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని పంచాయితీ రాజ్ ఈఈ ని ఆదేశించారు..కార్యక్రమంలో ఈ.ఈ. పీ.ఆర్. సుదర్శన్ రెడ్డి, ఎంపీడీఓ జయశీల, తహశీల్దార్ నారాయణ రెడ్డి, స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

## కేంద్ర సర్కార్ లేబర్ కోడ్లను రద్దు చేయాలి

**- రాష్ట్ర సర్కార్ జీవో నెంబర్ నెంబర్ 282 ను వెనక్కి తీసుకోవాలి**

**- వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి బూడిద గణేష్**

**సూర్య మంథని**



కార్మిక సంఘాలు దేశవాప్త సమ్మెకు ఇచ్చిన పిలుపులో భాగంగా మంథనిలో సిఐటియు వ్యవసాయ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో కదం తొక్కిన కార్మికులు పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించి రెవెన్యూ డివిజనల్ అధికారికి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి బూడిద గణేష్ మాట్లాడుతూ కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం 29 కార్మిక చట్టాలను రద్దుచేసి రాజ్యాంగ విరుద్ధంగా, అప్రజాస్వామ్యంగా కార్మికులకు ఉరితాళ్లుగా మారిన నాలుగు లేబర్ కోడ్లను తీసుకువచ్చారని అన్నారు. ఈ లేబర్ కోడ్లు అమలయితే కార్మికులు కట్టు బానిసలుగా మారుతారని ఆవేదన వ్యక్తం చేశారు. అదే విధంగా మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాల్లో రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం భాగస్వామ్యం అవుతూ ఎనిమిది గంటల పని దినాన్ని 10 గంటల పని దినాలుగా మార్చుతూ జీవో నెంబర్ 282 ను తీసుకువచ్చి కార్మికులను ఆధునిక బానిసలుగా మార్చే ప్రయత్నం చేస్తుందని విమర్శించారు. వెంటనే నరేంద్ర మోడీ సర్కార్ నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలని రేవంత్ రెడ్డి సర్కార్ జీవో నెంబర్ 282ను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు లేని పక్షంలో ప్రభుత్వాలు దిగచ్చేవరకు పోరాటాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు మంథని లింగయ్య వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బావురవి ,ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి రాజ్ కుమార్, నాయకులు చిప్పకుర్తి చందు, ఎడ్ల పెల్లి రాజయ్య, సుగుణ, కనకలక్ష్మి సునీత, మల్లీశ్వరి, రాజేశ్వరి, జ్యోతి, కొమురయ్య, రవి తదితరులు పాల్గొన్నారు.

## కృష్ణవేణి లో ఘనంగా బోనాలు గోరింటాకు వేడుకలు

**సూర్య,రాయికల్**

రాయికల్ పట్టణంలోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్లో బోనాల పండగ ఘనంగా నిర్వహించారు.విద్యార్థులు బాలురు పోతురాజుల వేషాలతో అలరించగా,బాలికలు అమ్మవారి అలంకరణలతో అబ్బుర పరిచారు. తదనంతరం పాఠశాల కరెస్పాండెంట్ జె.తిరుపతి రావు అమ్మ వారి ప్రతిమతో విద్యార్థులతో కలిసి బోనాలు సమర్పించారు.పాఠశాల ప్రైమరీ ప్రిన్సిపాల్ మాధవి విద్యార్థినులతో కలిసి గోరింటాకు పండగను జరుపుకున్నారు. మహిళా ఉపాధ్యాయులు పాఠశాల విద్యార్థులచే కలిసి చేతులకు గోరింటాకు పెడుతూ, గోరింటాకు యొక్క విశిష్టతను విద్యార్థులకు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.



## లేబర్ కోడ్స్ ను వెంటనే కేంద్ర ప్రభుత్వం రద్దు చేయాలి

**సూర్య,ముస్తాబాద్**



కేంద్రం లో ఉన్న బిజెపి ప్రభుత్వం తీసుకవస్తున్న కార్మిక వ్యతిరేక చట్టం కు వ్యతిరేకంగా బుధవారం రోజున తెలంగాణ బహుళ జన బీడీ కార్మిక సంఘం బిఎల్ టీయూ యూనియన్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్రములోని బీడీ పరిశ్రమ లో పనిచేయు బీడీ కార్మికులు,ప్యాకర్లు,బట్టి,చటన్ నెలసరి ఉద్యోగులు,టేకేదార్లు తదితరులు తో మండల తహసిల్దార్ కార్యాలయం అవరణంలో నిరసన ధర్నా నిర్వహించి,తహసిల్దార్ కు వినతి పత్రం అందజేశారు.అనంతరం తెలంగాణ బహుళ జన బీడీ కార్మిక సంఘం బిఎల్ టీ యు యూనియన్ జిల్లా అధ్యక్షులు ముద్రకొల ఆంజనేయులు మాట్లాడుతూ..బీడీ పరిశ్రమ పై,ఆంక్షలు ఎత్తి వేయాలని,జియస్టీ ని తొలగించాలని,కొప్టా చట్టం ను రద్దు చేయాలని,బీడీ పరిశ్రమలో పనిచేస్తున్న అందరికి,కేంద్ర ప్రభుత్వం10 వేల జీవన భృతి ఇవ్వాలని,రిటైర్డ్ అయిన బీడి కార్మికులకు 9000 రూ.ఎ పెన్షన్ ఇవ్వాలని,నాలుగు కోడ్లను రద్దు చేయాలని,బీడీ కార్మికులు ఇండ్లు నిర్ణచుకొనుటకు 5.లక్షలు ఇవ్వాలి,ఈ ఎస్ ఐ సౌకర్యం కార్మికులకు అందిచాలన్నరు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గత ఎన్నికల సందర్భంగా బీడీ కార్మికులకు ఇచ్చి హామీ ప్రకారం 2014 పిబ్రవరి 28 కటాఫ్ తధిని తోలగించి ఎలాంటీ షరతులు లేకుండా ప్రతి ఒక్కరికి 4016 రూ.ఎ.జీవన భృతి ఇవ్వాలన్నారు.పాత పద్ధతులను చట్టాలను అమలు చేయకపోతే రానా రోజుల్లో మరిన్ని ఉద్యమాలు చేస్తామని చరించారు.ఈ కార్యక్రమం లో ముద్రకొల,తెలంగాణ బహుళ జన బీడీ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు,నాయకులు బాల్ రెడ్డి,దేవరాజు,శ్రీనివాస్, ఆంజనేయులు ,నాగభూషణం ,ప్రకాష్, రమేష్, ఆంజనేయులు, విజయ, రజిత, యాదమ్మ, సంధ్య, లావణ్య,చంద్రకళ,తదితరులు ఉన్నారు.

## జాతీయ వాద భావన విద్యార్థుల్లో పెరగాలి

**- ఘనంగా జాతీయ విద్యార్థి దినోత్సవం**

**సూర్య, హుజురాబాద్**



రేపటి భారతావనిని మార్చే విద్యార్థులు దేశభక్తి జాతీయవాద భావనలు అలవర్చుకోవాలని, విద్యార్థి శక్తి దేశానికి అవసరమని జాతీయ విద్యార్థి దినోత్సవ సభలో పలువురు అభిప్రాయపడ్డారు. బుధవారం హుజురాబాద్ పట్టణంలో ఏబివిపి ఆధ్వర్యంలో 77 వ జాతీయ విద్యార్థి దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో సభ నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలోని పలు ప్రాంతాల్లో కళాశాలల, పాఠశాలల విద్యార్థులు భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఏబివిపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు గోస్కుల అజయ్ మాట్లాడుతూ 1949 న ఢిల్లీలో ప్రారంభమైన ఏబివిపి ప్రస్తుతం అతి పెద్ద విద్యార్థి సంఘంగా మారిందన్నారు. విద్యారంగ సమస్యలపై అనుక్షణం పోరాటం చేస్తూ వారి ప్రయోజనాలకు బాసటగా ఉందని అన్నారు. విద్యార్థులకు చదువే కాకుండా దేశభక్తి, జాతీయవాదం ఉండాలన్నారు. మాతృ భూమికి సేవ చేయడం విద్యార్థులుగా మన అందరి కర్తవ్యం అని, విద్యార్థి ఉద్యమాలలో అందరూ భాగస్వాములు కావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నగర సంయుక్త కార్యదర్శి వరికోలు రాజు, పెరుగు అభిలాష్, నగర ఉపాధ్యక్షులు ఎనగంటి కిరణ్, బొరగాల గౌతమ్, బొరగాల సిద్ధార్థ, దాట్ల అక్షయ్, బిట్టు తదితరులు పాల్గొన్నారు.

## ఓటరు నమోదు పై బి ఎల్ ఓ లకు శిక్షణ.

**సూర్య. ఇల్లంతకుంట.**

ఓటరు నమోదు, ఓటరు జాబిత లో సవరణలపై బిఎల్ఓ లకు ఒక రోజు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. బుధవారం మండల కేంద్రంలోని రైతువేదిక లో శిక్షణ ను తహసీల్దార్ ఎం ఏ. ఫారుఖ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన బి ఎల్ ఓ లకు ట్రైనర్ సందీప్ రెడ్డి శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడారు.18 ఏళ్ళు నిండిన వారిని ఓటరు గా నమోదు, జాబితా లో సవరణలతో పాటు పలు అంశాలపై శిక్షణ లో వివరించారు.ఈ సమావేశంలో డిప్యూటీ తహసీల్దార్ సత్యనారాయణ, రెవిన్యూ సిబ్బంది, బి ఎల్ ఓ లు పాల్గొన్నారు.

## ఇసుక లారీ పట్టివేత

**సూర్య ఇబ్రహీంపట్నం**



ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్ పరిధిలోని జాతీయ రహదారి గండి హనుమాన్ వద్ద ఇసుక లారీని పట్టుకున్నట్లు ఎస్సై అనిల్ బుధవారం తెలిపారు కథలాపూర్ మండలం నుంచి నిజామాబాద్ వైపు అనుమతి లేకుండా అక్రమంగా ఇసుకను తరలిస్తుండగా పట్టుకొని కేసు నమోదు చేసి ఇసుక లారీని పోలీస్ స్టేషన్ కు తరలించినట్లు ఎస్సై తెలిపారు

## జీవితంపై విరక్తి చెంది వ్యక్తి ఆత్మహత్య.

**సూర్య ఓదెల**

ఓదెల మండలం కొలనూర్ గ్రామానికి చెందిన మాటేటి రాజేశం 46 సంవత్సరాలు అనే వ్యక్తి కి వివాహము అయ్యి విడాకులు కావడం వలన ఒంటరితనం తో మద్యానికి బానిసై, జీవితంపై విరక్తి చెందిన రాజేశం ఇంటిలో ఎవరు లేరు సమయంలో పురుగుల మందు తాగి ఆత్మహత్య యత్నం చేయడంతో , కుటుంబ సభ్యులు గమనించి ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ మరణించాడని మృతుడి అన్న మాటేటి గణేష్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోత్కపల్లి ఎస్సై దికొండ రమేష్ తెలిపినారు.

## బోనాల వేడుకల్లో పాల్గొనాలని ఎమ్మెల్సీకి ఆహ్వానం

**సూర్య జగిత్యాల అర్బన్**




జగిత్యాల పట్టణంలోని నూకపల్లి అర్బన్ డబుల్ బెడ్రూం కాలానికి చెందిన జగిత్యాల అర్బన్ కాలనీ డబుల్ బెడ్ రూం రెసిడెన్స్ సొసైటీ సభ్యులు బుధవారం ఉమ్మడి కరీంనగర్ జిల్లా స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎల్ రమణ ను జగిత్యాలలోని ఎమ్మెల్సీ కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ నెల 13న ఆదివారం రోజున జరిగే కాలనీలో పోచమ్మ బోనాల్లో పాల్గొనాలని ఎమ్మెల్సీ రమణ కు ఆహ్వాన పత్రికను అందజేశారు.

## చట్టాన్ని ఉల్లంఘించే వారిపై కఠిన చర్యలు తప్పవు

**సూర్య మేడిపల్లి-**



మేడిపల్లి మండల పోలీస్ స్టేషన్ కు బుగ్గారం నుండి బదిలీపై వచ్చిన ఎస్సై మాడ శ్రీధర్ రెడ్డి బుధవారం రోజు బాధితులు స్వీకరించారు. ఈ సందర్భంగా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ఎస్సై మాడ శ్రీధర్ రెడ్డి కి స్టేషన్ సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు. ఎస్సై మాడ శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ మండలంలోని ప్రజలకు అందుబాటులో ఉంటూ శాంతి భద్రతలను కాపాడుతానని అన్నారు. ప్రజల సహాయ సహకారాలు అవసరమని, పైరవీ లు లేకుండా ప్రజలు పోలీస్ స్టేషన్ కు వచ్చి వారి పనులను చేసుకోవాలని కోరారు. అసాంఘిక, చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు పాల్ప డే వ్యక్తు లు ఎంతటి వారైనా వదిలిపెట్టేది లేదని, చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటానని హెచ్చరించారు.

## ఎంపి గారు హుజురాబాద్ కు రైలు మార్గం ఏది...?

**సూర్య, హుజురాబాద్**



ఎన్నికల సమయంలో హుజురాబాద్ కు రైలు మార్గాన్ని ఏర్పాటు చేస్తామని చెప్పిన కరీంనగర్ ఎంపి బండి సంజయ్... ఆ మాటే మరిచారని కాంగ్రెస్ పార్టీ మాజీ జిల్లా అధికార ప్రతినిధి సొల్లు బాబు అన్నారు. బుధవారం ఆయన మాట్లాడుతూ హసన్ పర్తి నుండి హుజురాబాద్ మీదుగా కరీంనగర్ ను కలుపుతూ రైలు మార్గం ఏర్పాటు చేస్తామని చెప్పిన ఎంపి బండి సంజయ్ కేంద్ర మంత్రి అయినప్పటికి నిర్లక్ష్యం చేయడమేమిటని అన్నారు. ఇప్పటి వరకు రైలు మార్గం పనుల సర్వేనే చేపట్టలేదని అన్నారు. కేంద్ర ప్రభుత్వంలో ముఖ్యమైన స్థానంలో ఉన్న బండి సంజయ్ హుజురాబాద్ రైలు మార్గం ఏర్పాటు విషయం పై శ్రద్ధ వహించి తొందరగా పనులు జరిగేలా చూడాలని ఆయన అన్నారు. హుజురాబాద్ ప్రజలను మభ్యపెట్టి ఓట్లు పొందిన ఆయన వెంటనే దీనిపై స్పష్టమైన ప్రకటన చేయాలని అన్నారు.

# కేంద్రం కార్మిక, ఉద్యోగ వ్యతిరేక విధానాలు మానుకోవాలి

**-హుజురాబాద్ లో కార్మిక సమ్మె సక్సెస్**



**సూర్య, హుజురాబాద్**

కేంద్ర ప్రభుత్వం కార్మిక, ఉద్యోగ వ్యతిరేక విధానాలు మానుకోవాలని, ప్రభుత్వ విధానాలకు నిరసనగా దేశ వ్యాప్తంగా చేపట్టిన ఒకరోజు సమ్మె బుధవారం హుజురాబాద్ లో సక్సెస్ అయింది. సమ్మె సందర్భంగా హుజురాబాద్ పట్టణంలో కార్మికులు, ఉద్యోగులు బ్యాంకు, ఎల్ఐసి, పోస్ట్ ఆఫీస్, వైద్య ఆరోగ్యశాఖ, విద్యుత్ శాఖ ఉద్యోగులు, వివిధ శాఖల పెన్షనర్లు వారి వారి కార్యాలయాలు ముందు నిరసన వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేసి కార్మిక, ఉద్యోగ, పెన్షనర్ల ప్రయోజనాలకు భంగం వాటిల్లే విధానాలను ప్రభుత్వం మానుకోవాలని అన్నారు. ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి నుండి వైద్య ఆరోగ్యశాఖ లో పనిచేసే కార్మికులు ఆశా వర్కర్లు, సిబ్బంది, పెన్షనర్లు పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా టాప్రా జిల్లా అధ్యక్షుడు చందుపట్ల జనార్ధన్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం కార్మిక, ఉద్యోగ, పెన్షనర్ ల వ్యతిరేక విధానాలను మాను కోవాలని అన్నారు. కేడిసిసి బ్యాంకు ముందు పిసిసిబిఈఏ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిరసన ప్రదర్శనలు చేశారు. సహకార బ్యాంకింగ్ వ్యవస్థలో రెండంచెల విధానం ప్రవేశపెట్టాలని, సహకార సంఘాలపై విధిస్తున్న ఆదాయ పన్ను చట్టాలను రద్దు చేయాలని వారు డిమాండ్ చేశారు. ఎల్ఐసి కార్యాలయం ముందు ఆల్ ఇండియా ఇన్సూరెన్స్ ఎంప్లాయిస్ అసోసియేషన్ వారు నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎల్ఐసిఈయు అధ్యక్షులు బొంకూరి కుమార స్వామి, కార్యదర్శి ఆకుల చందర్, జనరల్ కౌన్సిల్ మెంబర్ పి. శ్రీనివాస్, జాయింట్ సెక్రటరిలు జి. ఋషిత్, టి. అంజలి, కోశాధికారి కుమారస్వామి, సిబ్బంది గోపి కిషోర్, ప్రశాంత్, శ్రీనివాస్, ప్రేమ్ కుమార్, వివేక్, రమేష్, ఎం. శ్రీనివాస్, హుజురాబాద్ కేడిసిసి బ్యాంక్ మేనేజర్ ఏ. శ్యాం సుందర్ రెడ్డి, లాల్ మహ్మద్, వివిధ మండలాల ఉద్యోగులు, సిఐటియు జిల్లా కమిటి సభ్యులు కొప్పుల శంకర్, కదిరే రమేష్, డాక్టర్ శేఖర్, హరి కిషన్, మండల కన్వీనర్ ఎండి. అజ్జు, తాడూరి లత, పుష్పలత, చంద్రయ్య, బొరగాల రాజు, సులోచన, కొమురయ్య, రాసపల్లి సరోజన, శంకర్, నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఇష్టారాజ్యంగా అక్రమ నిర్మాణాలు

**,సూర్య, కొత్తపల్లి**




అనుమతులు లేకుండా షెడ్డులు, ప్రహరీ గోడలు అడ్డు అదుపు లేకుండా నిర్మాణా లు చేపడుతు న్నప్పటికి కార్పోరేషన్ అధికారులు పట్టించుకోవడం లేదని ప ట్టణ వాసులు ఆరోపిస్తున్నారు. ఇటీవల మెడికల్ కాలేజీ ఎదురుగా పెద్ద ఎత్తున ప్రహరీ గోడలు నిర్మించారు. ఈ విష యం పై ఆంధ్రప్రభ వివరణ కోరగా ని ర్మాణాల పై ఏలాంటి అనుమతులు లేవని తెలిపారు. రేకుల షెడ్డు వివరణ కోరగా నోటీసులు జారీ చేసినట్లు అధి కారులు తెలిపారు. పునాధి నిర్మాణంపై అధికారి పరిశీలించగా వెళ్లారు. ఇప్ప టికైన టౌన్ ప్లానింగ్ అధికారి విచారణ చేపట్టాలని కోరుతున్నారు. గతంలో మెడికల్ కాలేజీ సమీపంలో అక్రమ నిర్మాణాలపై ఆంధ్రప్రభలో కథనాలు రాగా స్పందించిన అధికారులు అక్రమ నిర్మాణాలను కూల్చివేశారు. అక్రమ నిర్మాణాలను నిలిపివేసిన కొందరు జొ నీరుగా నిర్మాణాలపై ప్రజల్లో తీ వ్ర చర్చమొదలైంది. అక్రమ నిర్మాణాలపై దృష్టి సారించాలని అధికారులు కోరుతున్నారు.

## వికలాంగుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి

**- గంగాధరలో లబ్ధిదారురాలికి 50వేల చెక్కును అందజేసిన ఎమ్మెల్యే సత్యం**

**సూర్య, గంగాధర**



తెలంగాణ రాష్ట్రంలోని వికలాంగుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేస్తుందని చొప్పదండి శాసనసభ్యుడు మేడిపల్లి సత్యం అన్నారు.గంగాధర మండలం గర్శకుర్తి గ్రామానికి చెందిన వికలాంగురాలైన మామిడిపల్లి విజయ కు ఆర్థిక పునరావాస భరోసా పథకం క్రింద వంద శాతం సబ్సిడీతో రూ. 50 వేల ఆర్థిక సహాయం మంజూరు కాగా లబ్ధిదారుకి బుధవారం చెక్కును అందించారు.వికలాంగులకు ఆర్థికంగా భరోసా కల్పించి వంద శాతం సబ్సిడీ ఆర్థిక సహాయాన్ని మంజూరి చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఇందుకోసం సహకరించిన ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం కు లబ్ధిదారు విజయ కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పురుగుల మనోహర్, మండల అభివృద్ధి అధికారి ధమ్మని రాము, తదితరులు పాల్గొన్నారు

## విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలు

**సూర్య, వీణవంక**



హుజురాబాద్ కు చెందిన గంగిశెట్టి మధురమ్మ మెమోరియల్ ట్రస్ట్ వారు గత విద్యా సంవత్సరం 10వ తరగతిలో మంచి మార్పులు సాధించిన వీణవంక మండలంలో మొదటి 10 ర్యాంకులు సాధించిన విద్యార్థులకు ఘన్ముకుల మోడల్ స్కూల్ నందు ప్రతిభా పురస్కారములను ట్రస్టు నిర్వాహకులు గంగిశెట్టి జగదీశ్వర్(రిటైర్డ్ టీచర్) మండల విద్యాధికారి శోభారాణి, మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ మోయిస్ బేగ్ చేతుల మీదుగా బహుమతులుగా డిక్షనరీలు, మెమొంటోలు అందజేశారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా పాల్గొన్న మండల విద్యాధికారిని అవార్డు గ్రహీతలను ఉద్దేశించి మాట్లాడుతూ పదవ తరగతిలో విజయం సాధించడం తొలిమెట్టు మాత్రమేనని, భవిష్యత్తులో ఉన్నత చదువులలో ఇలాగే విజయం సాధించి నిర్ధారించుకున్న నిర్దిష్ట లక్ష్యాలను చేరుకోవాలని, బహుమతులు ఆత్మవిశ్వాసాన్ని పెంచుతాయని, ఇలాంటి కార్యక్రమాలు మధురమ్మ మెమోరియల్ ట్రస్ట్ వారు చేయడము సంతోషకరమని, ట్రస్ట్ వారు చేసే సేవా కార్యక్రమాలు అమూల్యమని పేర్కొన్నారు. మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ట్రస్ట్ వారు ప్రతి సంవత్సరము ప్రభుత్వ సెక్టార్లలోని విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు ఇవ్వడము, టాలెంట్ టెస్టులు నిర్వహించడం, పదవ తరగతిలో మంచి మార్కులు సాధించిన విద్యార్థులకు మెరిట్ అవార్డ్స్ ఇవ్వడము అభినందనీయమని తెలిపారు. మీరు కూడా బాగా చదివి తల్లిదండ్రులకు, పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని, భవిష్యత్తులో ఉన్నత స్థాయిలో స్థిరపడాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వెంకట నరసింహారెడ్డి, నాగిరెడ్డి, మోడల్ స్కూల్ టీచింగ్ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## కమిషనర్ ను సన్మానించిన రిటైర్డ్ ఆర్టీసి ఉద్యోగులు

**సూర్య, హుజురాబాద్**



హుజురాబాద్ మున్సిపల్ పరిధిలో వంద రోజుల పాటు అన్ని ప్రాంతాల్లో పారిశుద్ధ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్న మున్సిపల్ కమిషనర్ కే. సమ్మయ్య ను బుధవారం ఆర్టీసి రిటైర్డ్ ఉద్యోగులు సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హుజురాబాద్ పట్టణానికి ఎందరో మున్సిపల్ కమిషనర్ లు వచ్చారు కానీ హుజురాబాద్ మున్సిపాలిటి అందమైన పట్టణంగా తయారు చేయడానికి ప్రత్యేకంగా శ్రద్ధ వహిస్తున్న మున్సిపల్ కమిషనర్ సమ్మయ్య అభినందనీయుడని అన్నారు. కమిషనర్ పట్టణ అభివృద్ధి కోసం చేస్తున్న కృషి మిగతా ఉద్యోగులకు ఆదర్శప్రాయం అని అన్నారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ఆర్టీసి ఉద్యోగుల సంఘం నాయకులు మార్త రవీందర్, వేల్పుల ప్రభాకర్, గోస్కుల ముత్యం రాజు, రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పారడైస్ పాఠశాలలో వనమహోత్సవ వేడుకలు

**,సూర్య కొత్తపల్లి**



రేకుర్తి లోని స్థానిక పారడైస్ పాఠశాలలో బుధవారం వనమహోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ఆవరణలో విద్యార్థులతో కలిసి పాఠశాల చైర్మన్ డాక్టర్ పి ఫాతిమా రెడ్డి మొక్కలు నాటారు.అనంతరం వారు మాట్లాడుతూ పర్యావరణాన్ని కాపాడుకోవడానికి ప్రతి ఒక్కరిని ప్రోత్సహించడం కోసం ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు చెప్పారు. మానవుని మనుగడకు అవసరమైన వాటిలో అతి ముఖ్యమైనవి చెట్లు అని వాటి ఆవశ్యకతను వివరించారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ డా|| పి. ఫాతిమా రెడ్డి , ప్రిన్సిపాల్ టీ. వసంత, వైస్ ప్రిన్సిపాల్ మధు, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## అంగన్వాడి కేంద్రంలో పందుల బెడద

**సూర్య కొత్తపల్లి**



కొత్తపెల్లి కొత్త పెల్లి పట్టణ కేంద్రంలోని అంబేద్కర్ నగర్ అంగన్వాడి కేంద్రంలో పందుల పిల్లలకు ఇబ్బందిగా మారిందని కాలనీ వసూలు తెలుపుతున్నారు అంగన్వాడి కేంద్రంలోని చెత్తాచెదారం పందులతో పిల్లలు రావాలంటే స్కూల్ కు ఇబ్బందిగా మారింది అని తెలుపుతున్నారు. అంగన్వాడి కేంద్రానికి పిల్లలు రావాలంటే పరిసర ప్రాంతాలు శుభ్రంగా ఉంచాలని ప్రజలు కోరుతున్నారు అంగన్వాడీ టీచర్లు ఈ విషయంపై పట్టించుకోవడంలేదని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు ఇప్పటికైనా సంబంధిత అధికారులు పరిశుభ్రంగా ఉంచేలా చూడాలని ప్రజలు కోరుతున్నారు.

## విద్య హక్కు చట్టాన్ని అమలు చేయాలి

**- కొత్తపల్లి మాజీ ఉప సర్పంచ్, సామాజిక సేవకులు అను మల్ల చంద్రమౌళి**

**సూర్య కొత్తపల్లి**



తెలంగాణ రాష్ట్రం లో విద్యా హక్కు చట్టాన్ని రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసి పేద మధ్యతరగతి వర్గాల విద్యార్థులకు ఉచితంగా ప్రైవేట్ పాఠశాలలలో 25 శాతం ప్రవేశాలు కల్పించాలని కొత్త పల్లి మాజీ ఉప సర్పంచ్ ,సామాజిక సేవకులు అను మల్ల చంద్ర మౌళి ఒక ప్రకటనలో తెలిపారు. ప్రవేట్ పాఠశాల లలు అధిక ఫీజులు వసూలు చేస్తున్నారు అని అన్నారు. పేద విద్యార్థులకు న్యాయం జరగాలి అంటే విద్యా హక్కు చట్టం అమలు చేయాలని కోరారు.

## 10న గురు పౌర్ణమి వేడుకలు

**సూర్య, హుజురాబాద్**

హుజురాబాద్ పట్టణంలోని శ్రీ షిరిడి సాయిబాబా దేవాలయంలో ఈనెల 10 వ తేది గురువారం గురు పౌర్ణమి మహోత్సవ వేడుకలు నిర్వహిస్తున్నామని సాయిబాబా ఆలయ కమిటి సభ్యులు తెలిపారు. గురువారం దేవాలయంలో ఉదయం విగ్నేశ్వర పూజ, పుణ్య వాహనం, వృత్తి కరణము, అఖండ దీపారాధన, దత్తాత్రేయ స్వామి పూజ, పంచామృత స్నానం, అభిషేకం జరుగునని, అనంతరం హారతి, మంత్రపుష్పం నిర్వహించడం జరుగుతుందని అర్చకులు తెలిపారు. సాయంత్రం సాయిబాబా రథయాత్ర పట్టణంలోని వివిధ వివిధ వాడల గుండా నిర్వహించడం జరుగుతుందని, భక్తులు అధిక సంఖ్యలో హాజరు కావాలని వారు కోరారు.

## శస్త్రలో ఘనంగా బోనాల వేడుకలు

**సూర్య, హుజురాబాద్**



హుజురాబాద్ పట్టణంలోని శస్త్ర పబ్లిక్ స్కూల్ లో బుధవారం బోనాల ఉత్సవాలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భ ంగా విద్యార్థినులు తెలంగాణ సంప్రదాయ దుస్తులు ధరించి బోనం ఎత్తుకుని పాఠశాలకు చేరుకున్నారు. విద్యార్థులు పోతరాజు వేషధారణతో విన్యాసాలు చేశారు. కరస్పాండెంట్ వేణు మాధవ్ మహాంకాళి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయం ప్రతిబింబెంచేలా బోనాలను అలంకరించి దేవతలకు సమర్పించారు. సంస్కృతిక కార్యక్రమాలు అందర్నీ అలరించాయి.

# ఆధార్ బయోమెట్రిక్ తప్పనిసరిగా అప్ డేట్ చేసుకోవాలి

### - జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ - అదనంగా సి.ఎస్.సి సెంటర్ల ఏర్పాటు నోటిఫికేషన్ జారీ చేయాలి

### - జిల్లా స్థాయి ఆధార్ మానిటరింగ్ కమిటీ సమావేశం నిర్వహించిన జిల్లా కలెక్టర్

**సూర్య రాజన్న సిరిసిల్ల**

ప్రతి ఒక్కరూ తమ ఆధార్ కార్డ్ లో వివరాలు, బయోమెట్రిక్ అప్ డేట్ చేసుకోవాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ అన్నారు. బుధవారం జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ సమీకృత జిల్లా కలెక్టరేట్ లో ఎస్పీ మహేష్ బి గీతే తో కలిసి జిల్లా స్థాయి ఆధార్ మానిటరింగ్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ మాట్లాడుతూ, సంతృప్త పద్దతిలో పౌరులందరికీ తప్పనిసరిగా ఆధార్ కార్డు జారీ చేయాలని కలెక్టర్ తెలిపారు. ప్రైవేట్, ప్రభుత్వ ఆసుపత్రిలో జరిగే ప్రసవాల వివరాలు ఈ బర్త్ పోర్టల్ లో నమోదు చేయాలని అన్నారు. ప్రతి 10 వేల జనాభాకు ఒక సి.ఎస్.సి సెంటర్ ఏర్పాటు చేయాలని, 7 రోజుల సమయంలో అదనంగా మరో 36 సి.ఎస్.సి సెంటర్ల ఏర్పాటు నోటిఫికేషన్ జారీ చేయాలని, ప్రస్తుతం ఉన్న కొన్ని సెంటర్లు మార్చాలని అన్నారు. జిల్లాలో 5 నుంచి 15 సంవత్సరాల లోపు గల 27 వేల పైగా ఉన్న జనాభా కు తప్పనిసరిగా బయోమెట్రిక్ అప్డేట్ చేయించాలని కలెక్టర్ సూచించారు. పాఠశాలలో



చదువుతున్న విద్యార్థులకు ఆధార్ బయోమెట్రిక్ అప్ డేషన్ కోసం ప్రభుత్వ, ప్రైవేటు స్కూల్స్ , కాలేజీలలో ప్రత్యేక అవగాహన క్యాంపులను ప్రతి 6 నెలలకు ఒకసారి ఏర్పాటు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. జిల్లా సంక్షేమ అధికారి 0 నుంచి 5 సంవత్సరాల వయస్సు పిల్లలకు ఆధార్ కార్డు అందేలా చూడాలని అన్నారు. 18 సంవత్సరాలు దాటిన వారి ఆదార్ నమోదుకు సంబంధించి తహసిల్దార్ లాగిన్ లో పెండింగ్ దరఖాస్తులను పరిష్కరించాలని తెలిపారు. మండల కేంద్రాలలో ఆధార్ కార్డు వివరాల అప్ డేట్ చేసేందుకు ప్రత్యేక క్యాంపుల ఏర్పాటు ప్రణాళిక తయారు చేయాలని అన్నారు. జిల్లాలో మీ సేవా కేంద్రాల్లో ఆధార్ సెంటర్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. పోస్టల్ కార్యాలయం నుంచి ఎన్ని ఆధార్ కార్డు తప్పుడు అడ్రెస్ ల కారణంగా వెనక్కి వచ్చాయో వివరాలు అందించాలని అన్నారు. జిల్లాలోని వివిధ అనాధ శరణాలయాల్లో పెరుగుతున్న వారికి ఆధార్ ఎన్ రొల్మెంట్లో వచ్చే సమస్యలను పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ కోరారు. ఈ సమావేశంలో యూ.ఐ.డి.ఏ.ఐ ప్రాజెక్టు మేనేజర్ నరేష్ చంద్ర, జిల్లా సంక్షేమ అధికారి లక్ష్మీ రాజం, జిల్లా విద్యాశాఖ అధికారి వినోద్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. రజిత, ఈ.డి.ఎం. శ్రీనివాస్, లీడ్ బ్యాంకు మేనేజర్ మల్లికార్జున్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరు మొక్కలు నాటి సంరక్షించే బాధ్యత తీసుకోవాలి

### - మొక్కలు జీవకోటికి ప్రాణాధారం - ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

**సూర్య గంగాధర**

జీవకోటికి మొక్కలే ప్రాణాధారమని, ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి సంరక్షించే బాధ్యత తీసుకోవాలని చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం అన్నారు. గంగాధర మండల కేంద్రంలో నిర్వహించిన వనమహోత్సవ కార్యక్రమానికి బుధవారం ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే స్థానిక నాయకులు అధికారులతో కలిసి మొక్కలు నాటారు. ఈసందర్భంగా మాట్లాడుతూ అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి వన మహోత్సవ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సూచించారు. వన మహోత్సవంలో ప్రజలను భాగస్వాములను చేసి గ్రామాల్లో మొక్క లు నాటా మొక్కలు నాటేలా శ్రద్ధ



తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ జాగిరపు రజిత శ్రీనివాస్ రెడ్డి, మండలాధ్యక్షుడు పురమల్ల మనోహర్, సింగిల్ విండో చైర్మన్ వెలిచాల తిర్మల్ రావు, సింగిల్ విండో వైస్ చైర్మన్ వేముల భాస్కర్ , తోట సంధ్య కరుణాకర్, ఎంపీడీవో రామ్, బుర్గు గంగన్న, సత్తు కనుకయ్య, గుజ్జుల బాపురెడ్డి, అట్ల శేఖర్ రెడ్డి, కంకణాల రాజగోపాల్ రెడ్డి, గునుకొండ బాబు, పడిత పల్లికిషన్, పడాల రాజన్న ,దోర్నాల శ్రీనివాసరెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు రుద్ర మల్లేశం దీకొండ మధు, గరిగంటి కరుణాకర్, తాళ్ల శ్రీనివాస్, గంగాధర సుదర్శన్, నాగేందర్ రెడ్డి, ఆముదాల రోహిత్ రెడ్డి, ప్రభాకర్, ఆనంద్, దోమకొండ మహేష్, నగేష్, ప్రభాకర్, శ్రీనివాస్, కోలాపురం లక్ష్మణ్, కుమారస్వామి, దాతు అంజి, మంత్రి మహేందర్, పానుగంటి సత్యం తదితరులు పాల్గొన్నారు.

# 15 కిలోల గంజాయిని పట్టుకున్న పోలీసులు

### - నలుగురు నిందితుల అరెస్టు

**సూర్య జమ్మికుంట**

జమ్మికుంట పట్టణంలో గంజాయిని అమ్మడానికి ప్రయత్నిస్తున్న నలుగురు యువకులను పోలీసులు అదుపులో తీసుకొని వారి వద్ద నుండి 15 కిలోల ముడి గంజాయిని స్వాధీనం చేసుకున్నారు హుజురాబాద్ ఏసిపి మాధవి తెలిపిన వివరాల ప్రకారం మంగళవారం సాయంత్రం జమ్మికుంట ఎఫ్ సి ఐ ప్రాంతంలో గంజాయితో నలుగురు యువకులు వస్తున్నారన్న టాస్క్ పోర్స్ సమాచారంతో జమ్మికుంట పోలీసులు ఆ ప్రాంతంలో నిఘా వేశారు కమలాపూర్ మండలం భీంపల్లికి చెందిన మహమ్మద్ ఆఫ్రిద్ కరీంనగర్ కు చెందిన పాశం తరుణ్ జలగం శశి ప్రీతం బండి పూర్ణ చందర్ కుమార్ లు రెండు ద్విచక్ర వాహనాలపై అనుమానస్పదంగా కనిపించారు వారిని ఆపి వారి దగ్గర ఉన్న బ్యాగులను పరిశీలించగా సీల్ చేసిన ప్యాకెట్లు కనిపించాయి వారిని విచారించగా తాము జల్సాలు చేయడానికి ఈజీ మనీ కోసం ఏపీలోని సీలేరు ప్రాంతం నుండి గుర్తుతెలియని వ్యక్తుల దగ్గర నుండి తక్కువ ధరకు గంజాయి కొనుగోలు చేసి దానిని చిన్న పాకెట్లుగా మార్చి కరీంనగర్ లో ఎక్కువ రేట్లకు అమ్ముతున్నట్లు తెలిపారు వారి వద్ద నుండి 15 కిలోల గంజాయిని రెండు ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకున్నట్లు ఏసీపి తెలిపారు గంజాయి విలువ సుమారు మూడు లక్షల 75 వేలు ఉంటుందని అన్నారు నిందితులపై గతంలో కేసులు ఉన్నట్లు తెలిపారు




**- మత్తు పదార్థాల నిరోధం సామాజిక బాధ్యత**

సమాజంలో మత్తు పదార్థాల వినియోగం ఎక్కువ జరుగుతున్నదని గ్రామాల్లో కూడా గంజాయి విక్రయాలు జరుగుతున్నాయని ఎసిపి తెలిపారు స్కూలు పిల్లలకు కూడా గంజాయి అలవాటు చేసి విక్రయిస్తున్నారని వీటిని అరికట్టవలసిన బాధ్యత ప్రతి ఒక్క పౌరుని పై ఉన్నదని తెలిపారు గంజాయి విక్రయాలు వినియోగంపై ఎవరికైనా తెలిస్తే పోలీసులకు సమాచారం అందించి సామాజిక రుగ్మతను అరికట్టడంలో ప్రతి ఒక్కరూ పాలు పంచుకోవాలని సూచించారు ఈ సమావేశంలో సీఐ రామకృష్ణ ఎస్సై సతీష్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# తెలంగాణ రైతులకు తీవ్ర అన్యాయం చేస్తున్న కేంద్ర ప్రభుత్వం

### - ఆర్ఎఫ్‌సీఎల్‌లో తయారైన యూరియాను మొదట తెలంగాణకే కేటాయించాలి

### - పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ

**సూర్య-గోదావరిఖని:**



వానాకాలం సీజన్ మొదలైంది.. ఇప్పటికే రైతులు వ్యవసాయ పనుల్లో బిజీబిజీగా ఉండాల్సిన సమయంలో.. కేంద్ర ప్రభుత్వం రైతులకు అవసరమైన యూరియాను అందుబాటులో ఉంచకుండా ఇబ్బందులకు గురి చేయడం పట్ల పెద్దపల్లి పార్లమెంటు సభ్యులు గడ్డం వంశీకృష్ణ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. కేంద్రం ప్రభుత్వం ప్రతినెలా నిర్ణీత కేటాయింపుల ప్రకారం సరఫరా చేయకపోవడం, ఇప్పటికే ఏప్రిల్, మే నెలల కోటాలో భారీగా కోత విధించడం, ఇప్పుడు కూడా అదే పరిస్థితి కనిపిస్తుండటం పట్ల కేంద్ర ప్రభుత్వ పెద్దల వైఖరిని తప్పు పట్టారు. ఈ మేరకు బుధవారం ఎంపీ వంశీకృష్ణ కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రికి లేఖ రాశారు. తెలంగాణ రాష్ట్రానికి అవసరమైన యూరియా మొత్తాన్ని కేటాయించకుండా, రాజకీయ ప్రేరణలతో ఇతర రాష్ట్రాలకు మళ్లించడం అన్యాయమని ఆ లేఖలో మండిపడ్డారు. ప్రతిపక్ష పార్టీలు అధికారంలో ఉన్న రాష్ట్రాలకు కోత విధిస్తూ, బీజేపీ పాలిత రాష్ట్రాలకు యూరియాను మళ్లించడం పట్ల ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. మే నెలలో రావాల్సిన 1.60 లక్షల టన్నుల కోటాలోనూ కోతపెట్టి 94 వేల టన్నులే రవాణా చేశారని, ఏప్రిల్ నెలలో 48 వేల టన్నులు, మే నెలలో 66 వేల టన్నుల ఇలా రెండు నెలల కోటాలో 1.14 లక్షల టన్నులను కోత పెట్టడంతో తెలంగాణ రైతులకు తీవ్ర నష్టం వాటిల్లే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. రామగుండం లోని ఆర్ఎఫ్‌సీఎల్ ఉత్పత్తి చేసిన యూరియా కూడా తెలంగాణకు ఇవ్వకుండా ఇతర రాష్ట్రాలకు తరలించడాన్ని ఖండించారు. గత ఏడాది స్థాయిలో యూరియా కేటాయింపులను వెంటనే పునరుద్ధరించాలని, ఆర్ఎఫ్‌సీఎల్‌లో తయారైన యూరియాను మొదట తెలంగాణకే కేటాయించాలని, రాజకీయ ప్రేరణలకంటే రైతుల అవసరాలకు ప్రాధాన్యత ఇవ్వాలని ఎంపీ వంశీకృష్ణ కేంద్ర ప్రభుత్వాన్ని ఆ లేఖలో డిమాండ్ చేశారు.



# బురద రోడ్డును శుభ్రం చేసిన అధికారులు

### - సూర్య కథనానికి స్పందన

సూర్య ఎఫెక్ట్

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**

కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రంలోని పలు వార్డులు బురుదమయం అయ్యాయని అదే విధంగా కేడీసీసీ బ్యాంకు నుండి ఎస్సీ కాలనీకి వెళ్లే ప్రధాన రహదారి వర్షానికి రోడ్డు గుంతల మయమై వర్షపు నీరు చేరి కాలనీవాసులు ప్రయాణికులు ఇబ్బంది పడుతున్నారని సూర్య దినపత్రికలో బుధవారం ప్రచురితమైంది. “బురుద రోడ్డుతో ఇబ్బందులు” అనే కథనానికి స్పందించిన గ్రామపంచాయతీ అధికారులు బుధవారం బురద నీటిని మురుగు కాలువలోకి తరలించి మరమ్మతులు చేశారు. త్వరలో బురదమయమైన రోడ్డుపై మొరము పోసి చదును చేస్తామని పంచాయతీ సిబ్బంది తెలిపారు. ఈ సందర్భంగా కాలనీవాసులు సూర్య దినపత్రికకు కృతజ్ఞతలు తెలిపారు. బురద రోడ్డును ఎంపీవో ఆరిఫ్ పరిశీలించారు. పంచాయతీ కార్యదర్శి సత్యనారాయణ, సిబ్బంది గట్టయ్య పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**



కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని ఇద్లాపూర్ గ్రామ శివారులో బుధవారం రాత్రి రోడ్డు ప్రమాదం జరిగింది. ద్విచక్ర వాహనాలు ఢీకొని జాఫర్ ఖాన్ పేట గ్రామానికి చెందిన తోట శ్రీకాంత్ అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడు మంథని ఆర్టీసీ డిపో లో డ్రైవర్ గా పని చేస్తున్నాడు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# ఆర్జీ-2, ఆర్జీ-3, ఏపిఎ డివిజన్ లలో "సమ్మె" సక్సెస్






**సూర్య, సెంటినరీ కాలనీ 07 :** కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలకు దేశవ్యాప్తంగా తలపెట్టిన ఒకరోజు సార్వత్రిక సమ్మె ఆర్జీ-2, ఆర్జీ-3, ఏపిఎ డివిజన్ లలో సక్సెస్ అయింది. ఉద్యోగులు,కాంట్రాక్టు కార్మికులు, ఓబీ కార్మికులు విధులకు హాజరు కాకుండా సమ్మె లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో టిబిజికెఎస్ అధ్యక్షుడు మిర్యాల రాజిరెడ్డి, ఏఐటియుసి యూనియన్ డిప్యూటీ జనరల్ సెక్రటరీ వైవిరావు, ఐఎన్టియుసి ఆర్జీ-3 వైస్ ప్రెసిడెంట్ కోట రవీందర్ రెడ్డి, ఎఐటియుసి బ్రాంచ్ సెక్రటరీ ఎమ్. ఆర్ సి రెడ్డి, జిగురు రవీందర్, సీఐటీయు బ్రాంచ్ సెక్రటరీ కొమురయ్య, టిజీబీకేస్ వైస్ ప్రెసిడెంట్ నాగేల్లి సాంబయ్య, సిపిఐ మండల కార్యదర్శి జూపాక రాంచందర్, ఐఎఫ్టీయూ ప్రధాన కార్యదర్శి ఆకుల వెంకన్న, నాయకులు ఇప్ప గంగాధర్, ఎల్లంకి రామారావు, బత్తుల రమేష్, బి.అశోక్, పింగిలి సంపత్ రెడ్డి, గిటుకు శ్రీనివాస్, శ్రీకాంత్ రావు, డిటిరావు, పూర్ణాకర్, సల్ల శేఖర్, సంజీవ్, ప్రవీణ్ రెడ్డి, రామచంద్రరావు, రామ్ రెడ్డి, టి.ఆనంద్, రాజన్న, గోపాల్, ఇస్మాయిల్, బుర్ర తిరుపతి, తదితరులు పాల్గొన్నారు.




## నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలి

**- సిఐటియు మండల కన్వీనర్**

**సూర్య, వీణవంక**

కేంద్ర ప్రభుత్వం కార్మికులకు వ్యతిరేకంగా తీసుకవచ్చిన నాలుగు లేబర్ కోడ్ లను వెంటనే రద్దు పరచాలని, సిఐటియు మండల కన్వీనర్ పిల్లి రవి యాదవ్ డిమాండ్ చేశారు. దేశ వ్యాప్తంగా సార్వత్రిక సమ్మెలో భాగంగా బుధవారం వీణవంక మండల కేంద్రములో సిఐటియు మండల కన్వీనర్ పిల్లి రవి యాదవ్ ఆధ్వర్యములో కార్మికులు వీణవంక బస్ స్టాండ్ నుండి బ్యాంకు వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం కన్వీనర్ మాట్లాడుతూ 29 పాత చట్టాలను యధావిధంగా కొనసాగించాలని, రోజుకు 8 గంటల పని సమయంగా కొనసాగించాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం అవలంభిస్తున్న ధోరణి కార్పొరేట్ సంస్థలకు లాభం చేకూరే విధంగా ఉందని అన్నారు. కొత్త చట్టాలను రద్దు చేసి, పాత చట్టాలను కొనసాగించినట్లయితే రానున్న రోజుల్లో ఉద్యమాలను ఉదృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పంచాయితీల జిల్లా కమిటీ సభ్యుడు కండె సదయ్య, కో కన్వీనర్ డి. వెంకటేష్, తడిగొప్పుల రాజయ్య, హమాలీ కార్మికులు మంత్రి రవి, నకీర్త ఓదెలు, యార రమేష్, బండి ఐలయ్య, భవన నిర్మాణ నాయకులు సుధాకర్, సమ్మయ్య, ఆశీర్వాదంతో పాటు 60 మంది పాల్గొన్నారు.



## ప్రభుత్వ భూములు కబ్జా!..

**- బందనకల్ శివారు 798 సర్వే నంబర్‌లో వివాదాస్పదంగా మారిన ఐకెపి కొనుగోలు కేంద్రం**

**- ప్రభుత్వం తమకిచ్చిందంటున్న తుర్కషిల్లు**

**- కలెక్టర్ కి వినతి పత్రం అందజేత**

**- మండల భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు సొల్ల క్రాంతి**

**సూర్య, ముస్తాబాద్**

ముస్తాబాద్ మండలం బందనకల్ రెవెన్యూ పరిధిలోని సర్వే నెంబర్ 798లో గల ప్రభుత్వ భూమి ప్రస్తుతం వివాదాస్పదంగా మారింది.ఈ భూమిలో ఐకెపి వరి కొనుగోలు కేంద్రం ను ఏర్పాటు చేయగా,ఈ భూమిని తుర్కషిల్లుకి ప్రభుత్వం ఇచ్చిందని కొందరు తుర్కషిల్లుకి కబ్జా చేసుకున్నారని మండల భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు సొల్ల క్రాంతి అన్నారు.ఈ భూమిని యధావిధిగా వరి కొనుగోలు కేంద్రంగా ఏర్పాటు చేసి,ఎవరైనా ఈ భూమిని కబ్జా చేస్తే మండల భారతీయ జనతా పార్టీ తరపున ఆందోళన కార్యక్రమాలు చేపడతామన్నారు.తదనంతరం కలెక్టర్కి వినతి పత్రం అందజేశారు.బీజేపీ జిల్లా కౌన్సిల్ మెంబర్ మెరుగు అంజగౌడ్,బూత్ అధ్యక్షులు అగ్రహారం శేఖర్,కస్తూరి కార్తీక్ రెడ్డి,కోల కృష్ణా,వెంకట్రావు పల్లే గ్రామ రైతులు,కుల సంఘాల పెద్దలు, ఉన్నారు.

## మహిళల ఆర్థిక స్థాయిని పెంచేందుకే ఇందిరా మహిళా శక్తి ప్రధాన లక్ష్యం!

**- ఎంపీఓ వెన్నపురెడ్డి అనిల్ రెడ్డి**

**సూర్య, జూలపల్లి**




మహిళల ఆర్థిక స్థాయిని పెంచేందుకే ఇందిరా మహిళా శక్తి ప్రధాన లక్ష్యమని ఎంపీఓ వెన్నపురెడ్డి అనిల్ రెడ్డి అన్నారు.మండల కేంద్రంలోని ఆరు గ్రామైఖ్య సంఘాల ఆధ్వర్యంలో బుధవారం ఇందిరా మహిళా శక్తి సంబరాలకు ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామీణ మహిళల ఆర్థిక స్థాయిని మెరుగుపరచడానికి ప్రత్యేక నిధులు. మహిళా పారిశ్రామికవేత్తలుగా ఎదగడానికి రుణ సదుపాయాలు. స్వయం సహాయక సంఘాల అభివృద్ధికి నూతన ప్రణాళికలు. స్వయం ఉపాధి అవకాశాలు, చిన్న స్థాయి వ్యాపారాలను అభివృద్ధి చేయడం ఇందిరా మహిళా శక్తి పథకం ప్రధాన లక్ష్యం. మహిళా వ్యవస్థాపిత వ్యాపారాలకు ప్రోత్సాహం.ఈ కార్యక్రమాల ద్వారా మహిళల ఆర్థిక స్థితిని మెరుగుపరచడమే కాకుండా, వారి సామాజిక స్థాయిని కూడా పెంచాలని ప్రభుత్వ ముఖ్య ఉద్దేశ్యమని తెలిపారు.ఈ కార్యక్రమంలో భాగంగా మహిళలు గ్రామపంచాయతీ కార్యాలయ ఆవరణలో మహిళా శక్తిని చాటే విధంగా కళాత్మకంగా ముగ్గులు వేసి,బతుకమ్మలు పేర్చి ఆటపాటలతో సంబరాలు నిర్వహించి, గ్రామంలో ర్యాలీ నిర్వహించారు.అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఇప్పటివరకు గ్రామ సంఘాలకు,చిన్న సంఘాల సభ్యులకు చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు, అమ్మ ఆదర్శ పాఠశాలు,వడ్డీ లేని రుణాలు, బ్యాంకు లింకేజ్, స్త్రీనిది,అభివృద్ధి సంస్థ చేపట్టిన కార్యక్రమాలను వివరించారు. ఈ కార్యక్రమంలో సిసి జ్యోతి,పంచాయితీ కార్యదర్శి ఖాజ ముజీబ్, గ్రామైఖ్య సంఘ ఓబిలు,సంఘాల సభ్యులు,వివోలు, సిఏలు పాల్గొన్నారు.




## లేబర్ కోడ్ లు రద్దు చేయాలని అంగన్వాడీ, పంచాయతీ కార్మికుల సమ్మె

**సూర్య జూలపల్లి**

కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోడ్‌లు రద్దు చేయాలని, కార్మిక సమస్యలు పరిష్కరించాలని కోరుతూ బుధవారం మండలంలోని అన్ని గ్రామాల అంగన్వాడి టీచర్లు,ఆయాలు,పంచాయతీ కార్మికులు సార్వత్రిక సమ్మె బాట పట్టారు. స్థానిక గ్రామపంచాయతీ నుండి తహసిల్దార్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించి తహసిల్దార్ జక్కని స్వర్ణకు వినతి పత్రం అందించారు. అనంతరం సిఐటియు జిల్లా నాయకులు దిలీప్ మాట్లాడుతూ 11 జాతీయ కార్మిక సంఘాలు, ఉద్యోగులు, రైతులు, వ్యవసాయ కార్మికులు సంయుక్త ంగా సార్వత్రిక సమ్మెలో పాల్గొంటున్నాయని అన్నారు. బ్రిటీష్ కాలం నుంచి పోరాడి సాధించుకున్న 44 కార్మిక చట్టాలను కేంద్ర ప్రభుత్వం నాలుగు లేబర్ కోడ్‌లుగా తీసుకురావడం దుర్మార్గమన్నారు. అంగన్వాడీలను ప్రభుత్వం వెట్టి చాకిరి చేయించుకుంటుందని ప్రభుత్వం నిర్వహించే ప్రతి పనిలో,సర్వేలో ఉపయోగించుకుంటుందని ఆవేదన వ్యక్తం చేశారు .పంచాయతీ కార్మికుల మల్టీ పర్పస్ విధానం ద్వారా, కార్మికులకు అనేక విధులు అప్పగించబడి వారి పనిభారం పెరిగిందని, దీనివల్ల వారి ఆరోగ్యంపై ప్రతికూల ప్రభావం పడుతుందని కార్మికులు ఆవేదన వ్యక్తం చేశారు.ఉద్యోగ భద్రత కల్పించి పెన్షన్ విధానం కల్పించాలని డిమాండ్ చేశారు.లేబర్ కోడ్‌లు అమల్లోకి వచ్చాక కార్మికులు సంఘం పెట్టుకునే హక్కు కోల్పోతారని ఆవేదన వ్యక్తం చేశారు.కార్మికులందరికీ కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని,పని గంటల పెంపును రద్దు చేయాలని,కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు, కార్మికులకు సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు.

## ఘనంగాఏబీవీపీ ఆవిర్భావ దినోత్సవం.

**సూర్య జూలపల్లి**

అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ 77వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా బుధవారం మండల కేంద్రంలో స్టూడెంట్స్ ఫర్ సేవ స్టేట్ కో- కన్వీనర్ సందనవేణి ఓమేష్ జెండా ఆవిష్కరించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ 1949 జులై 9న ఢిల్లీ కేంద్రంగా ప్రారంభమై జాతీయవాద సిద్ధాంతాలతో ఎంతోమంది విద్యార్థులను జ్ఞాన శీల ఏకత సాధనలకై జాతీయ పునః నిర్మాణం కోసం పనిచేస్తున్న విద్యార్థి సంఘమని,విద్యారంగ సమస్యలను ఎత్తిచూపుతూ విద్యార్థుల గొంతుకగా మారి ఎన్నో ఉద్యమాలు నిర్వహించి 77 వసంతాలు పూర్తిచేసుకుని అతిపెద్ద విద్యార్థి సంఘంగా ప్రపంచవ్యాప్తంగా అవతరించిందన్నారు. పాఠశాల స్థాయి నుండి యూనివర్సిటీ స్థాయి వరకు ప్రతి విద్యార్థిని జాతీయ భావ సిద్ధాంతాల వైపు నడిపిస్తూ దేశ హితం కోసం పనిచేస్తున్న విద్యార్థి సంఘమని కొనియాడారు. ఈ కార్యక్రమంలోహరీష్ శ్రవణ్ మహిపాల్ సృజన్ విద్యార్థులు పాల్గొన్నారు.






## ఆశా కార్యకర్తల ర్యాలీ


**- తాసిల్దార్ ముద్దసాని రమేష్ కు వినతి పత్రం అందజేసిన ఆశాలు**

**సూర్య -చిగురుమామిడి.**

చిగురుమామిడి మండలం, దేశవ్యాప్త సార్వత్రికసమ్మెలో భాగంగా సీ ఐ టీ యూ యూనియన్ సహాయక కార్యదర్శి మారెళ్ళ శ్రీలత ఆధ్వర్యంలో చిగురుమామిడిమండల బస్టాండ్ నుండి తాసిల్దార్ కార్యాలయం వరకు ఆశా కార్యకర్తలు, ర్యాలీ నిర్వహించి, అనంతరం తాసిల్దార్ రమేష్ కు వినతిపత్రం అందజేసినా ఆశాలు.వారు మాట్లాడుతూ. కార్మికులు ఎంతగానో పోరాడి తమ ప్రాణాలు అర్పించి తీసుకొచ్చిన 29 కార్మిక చట్టాలను రద్దుచేసి, కార్మికులకు నష్టం కలిగించే నాలుగు లేబర్ కోడ్స్ ను తీసుకొచ్చింది, ఈ లేబర్ కోడ్స్ అమలుకై తీవ్రంగా ప్రయత్నిస్తున్నది ఈ చర్యలు భారత రాజ్యాంగంలో ఆర్టికల్19(1) సి ఆర్టికల్21,24 39 (ఈ లేబర్ కోడ్స్ కార్మికులకు నష్టం కలిగించే విధంగా సంఘం పెట్టుకునే హక్కు లేకుండా, 8 గంటల పని విధానాన్ని రద్దు చేసి, 10 గంటలకు పెంచింది, ఉద్యోగ భద్రత లేదు,అట్లాగే ప్రభుత్వ రంగ సంస్థప్రైవేటీకరణ, చేస్తా ఉన్నది, ప్రభుత్వ రంగ ప్రైవేటీకరణ ఆపాలి,అట్లాగే స్కీంవర్క్ లను కార్మికులుగా గుర్తించి కనీస స్థిర వేతనం 26,000 ఇవ్వాలనీ,ఆశాలకు భారతదేశ వ్యాప్తంగా ఒకే రకమైన పని విధానాన్ని అమలు చేయాలనీ, ఆశాలను 3 వ తరగతి ఉద్యోగులుగా గుర్తించి, 45,46 సిఫారసుల ప్రకారం ఆశలకు ఉద్యోగ భద్రత, కల్పించాలని,వారు కోరారు.. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షురాలు నాగలి పద్మ, మండల కార్యదర్శి బోయిని ప్రియాంక, పుష్ప,బెజ్జంకి సరోజనా, సాహిదా బేగం, శ్వేత, కవిత, పూజ, సుగుణ, నాగరాణి, మంజుల, లక్ష్మి, ఆశా వర్కర్లు ,పాల్గొన్నారు.

## ఖర్చు చేసిన నిధులపై పూర్తి సమాచారం ఇవ్వండి

**సూర్య,మంథని రూరల్**



మంథని మండలంలోని పోతారం గ్రామంలో 2018 నుండి 2025 జూన్ వరకు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల నుండి వచ్చిన నిధుల నుండి గ్రామంలో చేపట్టిన అభివృద్ధి పనుల పై ఖర్చు చేసిన పూర్తి వివరాలు అందించాలని కారంగుల సురేష్ సమాచార హక్కు చట్టం ద్వారా గ్రామ కార్యదర్శికి దరఖాస్తు చేశారు. సమాచార హక్కు చట్టం ద్వారా తనకు పూర్తి వివరాలతో కూడిన సమాచారం ఇవ్వాలని బుధవారం పోతారం గ్రామ కార్యదర్శికి దరఖాస్తు సమర్పించారు.2018 నుండి 2025 జూన్ వరకు ఏఏ అభివృద్ధి పనులు చేపట్టారు వాటికి సంబంధించిన ఖర్చులతో పాటు పూర్తి సమాచారాన్ని అందించాలని ఆయన కోరారు.

# సింగరేణి లో సమ్మె విజయవంతం

## - కార్మిక చట్టాల కొనసాగింపు, నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలంటూ మనవహారం

## - లేబర్ కోడ్ లను రద్దు చేయకుంటే నిరవధిక సమ్మె

## - సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య

**సూర్య-గోదావరిఖని:**
కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్‌లను తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ బుధవారం తలపెట్టిన దేశ వ్యాప్త సార్వత్రిక సమ్మెలో భాగంగా సింగరేణి కాలరీస్ పరిధిలోని అన్ని బొగ్గు గనులతో పాటు రామగుండం రీజియన్ లో కూడా సమ్మె విజయవంతమైంది. జాతీయ, ప్రాంతీయ కార్మిక సంఘాలు ఇచ్చిన పిలుపు మేరకు సింగరేణి వ్యాప్తంగా సింగరేణి కార్మికులు, ఉద్యోగులు, సింగరేణి కాంట్రాక్టు కార్మికులు దేశ వ్యాప్త సార్వత్రిక సమ్మె లో పాల్గొని జయప్రదం చేసినట్లు సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటియుసి) వాసిరెడ్డి సీతారామయ్య తెలిపారు. సార్వత్రిక సమ్మె సందర్భంగా గోదావరిఖని ప్రధాన చౌరస్తా వద్ద జేఏసీ సంఘాల ఆధ్వర్యంలో మానవ హారం నిర్వహించి అనంతరం జేఏసీ సంఘాల నాయకులు తుమ్మల రాజారెడ్డి, మిర్యాల రాజిరెడ్డి, పి.ధర్మపురి, కట్ట విశ్వనాథం లతో కలిసి సీతారామయ్య మాట్లాడారు. కేంద్రం లోని బిజెపి ప్రభుత్వం మూడవ సారి అధికారంలోకి వచ్చిన తర్వాత కార్మిక వర్గం వంద సంవత్సరాల నుండి పోరాడి సాధించుకున్న 44 కార్మిక చట్టాలను రద్దు చేసి నాలుగు లేబర్ కోడ్ లుగా విభజించడాన్ని దేశంలో ఉన్న అన్ని కార్మిక సంఘాలు, ఉద్యోగ సంఘాలు, ఫెడరేషన్ లు, అసోసియేషన్ లు ముక్తకంఠంతో వ్యతిరేకించడం జరుగుతుందని వివరించారు. కార్మిక చట్టాలను రద్దు చేసి నాలుగు లేబర్ కోడ్




లను ప్రవేశ పెట్టి అమలు చేస్తే వేతన సవరణ కమిటీ లు ఉండవని, ఉద్యోగ భద్రత ఉండదని, కార్మిక సంఘాలు ఉండవని, సమ్మె చేసే హక్కు ఉండదని చెప్పుకొచ్చారు. ఇదే జరిగితే కార్మికుల ఉనికికే ప్రమాదం వాటిల్లుతుందని, కేంద్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ జూలై 9 న సార్వత్రిక సమ్మె చేయాలని పిలుపు మేరకు సింగరేణి వ్యాప్తంగా కార్మికులు, ఉద్యోగులు, కాంట్రాక్టు కార్మికులు సమ్మెలో పాల్గొనడం జరిగిందని తెలిపారు. ఈ సమ్మెతో కేంద్రం లోని బిజేపి ప్రభుత్వానికి కార్మిక వర్గం తగిన బుద్ధి చెప్పారని అన్నారు. సింగరేణి కార్మికులకు సంబంధించిన అపరిష్కృత సమస్యలను పరిష్కరించాలని ఆయన యాజమాన్యాన్ని డిమాండ్ చేశారు. ఇట్టి సమ్మె సందర్భంగా పలు డిమాండ్ లతో కూడిన సమ్మె నోటీసును యాజమాన్యం కు ఇవ్వడం జరిగిందని చెప్పారు. కేంద్ర ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలని, తెలంగాణా లో ఉన్న బొగ్గు గనుల ను ప్రైవేటు కు ఇవ్వకుండా, నిజాం ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు సింగరేణి కాలరీస్ కు కేటాయించాలని, ప్రతి కార్మికుడికి స్వంత ఇంటి పథకం అమలు చేయాలని, ప్రైవేటీకరణ ను రద్దు చేయాలని, అలవెన్సుల పై ఆదాయపు పన్ను ను యాజవ ాన్యమే చెల్లించాలని, కాంట్రాక్టు కార్మికులకు కనీస వేతనం రూ.26 వేలు చెల్లించాలని, కాంట్రాక్టు కార్మికులను క్రమబద్ధీకరణ చేయాలని సీతారామయ్య డిమాండ్ చేశా రు. నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయకుంటే నిరవధిక సమ్మె కు పిలుపు నిస్తామని ఆయన హెచ్చరించారు. ఇంకా ఈ కార్యక్రమంలో గుర్తింపు కార్మిక సంఘం ఏఐటియుసి తో పాటు జేఏసీ సంఘాల నాయక ులు మడ్డి ఎల్లయ్య, ఆరెల్లి పోషం, మాదన మహేష్, సంకె అశోక్, రంగు శ్రీనివాస్, ఎం.ఎ.గౌస్, బోగ సతీష్ బాబు, గండి ప్రసాద్, పెర్క మహేందర్, సయ్యద్ సోహేల్, చెప్యాల భాస్కర్, ఎం.చక్రపాణి, కే.శ్రీనివాస రావు, మానాల శ్రీనివాస్, పొన్నాల వెంకటయ్య, కారంపూరి వెంకన్న, గుర్రం ప్రభుదాస్, నాయిని శంకర్, దాసరి శ్రీనివాస్, రెడ్డి వెంకట స్వామి, బండి మల్లేష్, ఇజ్జగిరి రాజు, సంతోష్ , సిపిఐ నగర కార్యదర్శి కనకరాజు, నాయకులు గోసిక మోహన్, గౌతం గోవర్ధన్, మడికొండ ఓదేమ్మ, తొడుపునూరి రమేశ్ కుమార్, జేఏసీ సంఘాల నాయకులు కచ్చకాయల సదానందం, మెండె శ్రీనివాస్, మాదాసు రాంమూర్తి, వడ్డేపల్లి శంకర్, డి.లచ్చన్న తో పాటు జేఏసీ సంఘాల నాయ కులు, కార్యకర్తలు, కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# రాష్ట్రంలో ఆక్సిడెంటల్ సీఎం,సెంట్రల్ మినిస్టర్

## - బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య - ఇద్దరికీ ప్రజల సమస్యలపై కనీస పరిజ్ఞానం లేదు

## - కేసీఆర్, కేటీఆర్ ను బదనాం చేయడమే పని

**సూర్య రాజన్న సిరిసిల్ల**
రేవంత్ రెడ్డికి ముఖ్యమంత్రి పదవి, బండి, సంజయ్ కి కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి హెూదా ఆక్సిడెంటల్గా వచ్చాయని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య విమర్శించారు. వీరిద్దరిలో ఏ ఒక్కరికీ ప్రజా సమస్యలపై కనీస పరిజ్ఞానం లేదని ఎద్దేవ చేశారు. ఉదయం లేస్తే ఉద్యమ నాయకులు కేసీఆర్, కేటీఆర్, హరీష్ రావులను విమర్శించడమే లక్ష్యంగా పని చేస్తున్నారని అన్నారు. ప్రజాపాలన అందిస్తామని ముఖ్యమంత్రి పదవి చేపట్టిన రేవంత్ రెడ్డి పాలన చేతగాక బూతు మాటలకు కేరాఫ్ అడ్రస్ గా మారిపోయాడని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య విమర్శించారు. ఎన్నడూ తెలంగాణ ఉద్యమంలో పాల్గొనని రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అయ్యాడని, అదే తరహాలో బండి సంజయ్ అక్సిడెంటల్గా కేంద్ర మంత్రి పదవిని దక్కించుకున్నాడని పేర్కొన్నారు. ఆంద్రపాలకుల మోచేతి నీళ్లు త్రాగే వ్యక్తులు రాష్ట్రంలో అలజడులు సృష్టిస్తున్నారని ఆరోపించారు. పదేండ్ల పాలనలో కేసీఆర్ తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నిలిపారని కొనియాడారు. తమ పాలనతో జాతీయ స్థాయి గుర్తింపు పొందిన నాయకులు కేటీఆర్, హరీష్ రావు అని తెలిపారు. రేవంత్రెడ్డితో పాటు ఆయన మంత్రివర్గ సభ్యులు, కేంద్ర మంత్రి బండి సంజయ్ కేసీఆర్, కేటీఆర్ ను విమర్శించడమే పనిగా పెట్టుకున్నారని వాపోయారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వంలో పని చేస్తున్న ఏ ఒక్క నాయకుడికి



ప్రజాసమస్యలపై పట్టింపులేదన్నారు. పొద్దున లేస్తే రేవంత్రెడ్డి పాల్గొనే వేదికలన్నింటిలో ప్రజాసమస్యలు, అభివృద్ధిని గాలికి వదిలేసి కేసీఆర్, కేటీఆర్ లను బూతుమాటలు తిట్టేందుకే వినియోగించుకుంటున్నాడని ఎద్దేవచేశారు. డబ్బు సంచులతో నాడు పిసిసి అధ్యక్ష పదవితో పాటు నేడు ముఖ్యమంత్రి పదవులను కొన్నాడని ఆరోపించారు. రేవంత్రెడ్డికి కనీస రాజకీయ పరిణతి గాని, అవగాహన గాని లేదన్నారు. ప్రజాపాలన పేరుతో అధికారం చేపట్టి ప్రతిపక్ష నేతలపై అక్రమ కేసులు పెడుతూ పొద్దుగడుప తున్నారని అన్నారు. రైతు సమస్యలపై దమ్ముంటే కేసీఆర్, కేటీఆర్ ఎవరైనా చర్చకు రావాలని రేవంత్ రెడ్డి సవాల్ విసిరి డిల్లీకి పారిపోయాడని ఎద్దేవ చేశారు. కేసీఆర్ కు మాత్రమే సవాల్ చేశారంటూ కాంగ్రెస్ మంత్రులు బట్టి విక్రమార్క, సీతక్క, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, కోమటిరెడ్డి వెంకట్రెడ్డిలు పిచ్చిబట్టినట్లు మాట్లాడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. సీతక్క ఎమ్మెల్యేగా ఉన్న సందర్భంగా గత ప్రభుత్వంలో ఆమె నియోజకవర్గానికి కేటీఆర్ అనేక నిధులు మంజూ రు చేశారని తెలిపారు. అటువంటి గొప్ప నాయకుడు కేటీఆర్ పై సీతక్క చేస్తున్న విమర్శలకు ప్రజలు ముగింపు పలుకుతారని అన్నారు. బీర్ల ఐలయ్య, రాంచంద్రనాయక్, సామ రాంమోహన్రెడ్డి లాంటి బచ్చా నాయకులు సైతం రేవంత్ రెడ్డికి వంత పాడుతూ ఇష్టానుసారంగా మాట్లాడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆంధ్ర పత్రిక యజమాని రాధాకృష్ణ బ్రోకర్, పనులు చేస్తూ తెలంగాణపై విషం చిమ్ముతున్నాడని అన్నారు. పత్రిక మూసుగు లో అక్రమ వార్తలు రాస్తూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నాడని తెలిపారు. తెలంగాణ ప్రజల చేతిలో మీ పతనం తప్పదని హెచ్చరించారు. రాష్ట్ర అభివృద్ధి ఫలాలను ప్రజలకు అందించిన నాయకుడు కేసీఆర్ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సిద్ధం వేణు,జిందం చక్రపాణి, న్యాలకొండ రాఘవరెడ్డి,కుంభాల మల్లారెడ్డి,బండ నరసయ్య, ఎదురుగట్ల చంద్ర గౌడ్, మ్యాన రవి, గడ్డం భాస్కర్, కంచర్ల రవి,సాయికిరణ్, ఆఫ్రోజ్, అజ్జు, జోషల్ తదితరులు పాల్గొన్నారు.

# రాజీవ్ గాంధీ సివిల్స్ అభయహస్తం దరఖాస్తులకు గడువు ఈ నెల 12 వరకు పొడిగింపు

## - సింగరేణి సీఎండీ నేనావత్ బలరాం నాయక్ ప్రకటన

**సూర్య, సెంటినరీ కాలనీ**



రాష్ట్ర ప్రభుత్వ సూచన మేరకు సింగరేణి సంస్థ కార్పొరేట్ సామాజిక బాధ్యతలో భాగంగా ప్రారంభించిన రాజీవ్ గాంధీ సివిల్స్ అభయహస్తం దరఖాస్తుల స్వీకరణ గడువును ఈనెల 12వ తేదీ వరకు పొడిగించినట్లు సింగరేణి సీఎండీ నేనావత్ బలరాం నాయక్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ పథకం ద్వారా తెలంగాణ రాష్ట్రం నుండి సివిల్స్ ప్రిలిమ్స్ లో పాసై మెయిన్స్ కు హాజరవుతున్న అభ్యర్థులకు ఒక్కొక్కరికి లక్ష రూపాయల ఆర్థిక ప్రోత్సాహకాన్ని అందిస్తున్నట్లు వెల్లడించారు. దరఖాస్తుల స్వీకరణ కు గతంలో ఇచ్చిన గడువు తేదీ ఈ నెల 07 వ తేదీతో ముగిసిపోయింది. అయితే అభ్యర్థుల నుంచి వస్తున్న విజ్ఞప్తుల మేరకు ఈ నెల 12వ తేదీ వరకు పెంచుతూ నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించారు. సివిల్స్ ప్రిలిమ్స్ లో పాసైన తెలంగాణ ప్రాంత అభ్యర్థులు ఈ సదావకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని 12వ తేదీలోగా దరఖాస్తులు ఆన్లైన్ లో సమర్పించాలని కోరారు. అలాగే సివిల్స్ ప్రిలిమ్స్ పాసైన సింగరేణి ఉద్యోగుల పిల్లలకు రూ.లక్ష చొప్పున ప్రోత్సాహకం అందించనున్నట్లు తెలిపారు.ఇదీ నేపథ్యం...గత ఏడాది రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు రాజీవ్ గాంధీ సివిల్స్ అభయ హస్తం పథకాన్ని ప్రారంభించారు. గతేడాది 140 మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకోగా వారికి ఒక్కొక్కరికి సింగరేణి సంస్థ లక్ష రూపాయల చొప్పున ప్రోత్సాహక నగదును అందజేసింది. వారిలో 20 మంది మెయిన్స్ లోనూ పాసై ఇంటర్వ్యూకి ఎంపిక కాగా వారికి కూడా ఒక్కొక్కరికి లక్ష రూపాయల చొప్పున ప్రోత్సాహకాన్ని అందించింది. ఇదే విధంగా ఈ ఏడాది కూడా తెలంగాణ ప్రాంత అభ్యర్థులకు ఆర్థిక సహాయం అందించాలని నిర్ణయించింది.

# మహిళల శ్రేయస్సుకు షీ టీం నిరంతర నిఘా

**సూర్య, సెంటినరీ కాలనీ**
మహిళల శ్రేయస్సుకు షీ టీం గా నిరంతరంగా నిఘా ఉంటుందని షీ టీమ్ ఇన్చార్జి మౌనిక అన్నారు. బుధవారం రామగుండం సి.పి ఆదేశాల మేరకు, షీ టీమ్ ఇంచార్జ్ ఎస్సై లావణ్య ఆధ్వర్యంలో కమాన్ పూర్ మండలం జూలపల్లి లోని మహిళలకు షీ టీం అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది. అందులో భాగంగా షీ టీం మెంబర్ మౌనిక మాట్లాడుతూ మహిళల భద్రత మరియు ఆన్ లైన్ మోసాలపై మరియు యాంటీ డ్రగ్స్ పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మహిళల రక్షణ కోసం ప్రతి రోజు బస్టాండ్ మరియు ప్రధాన చౌరస్తాలో జన సమీకరణ ప్రాంతాల్లో కాలేజీల వద్ద షీ టీం నిరంతరంగా ఉంచడం జరుగుతుందని , ఎవరైనా వేధింపులకు గురి చేస్తే మహిళలు విద్యార్థులు భయపడకుండా 6303923700 నంబర్ కు ఫోన్ చేసి సమస్య తెలపాలని కోరారు. ఫోన్ చేసిన వారి వివరాలు గోప్యంగా ఉంచడం జరుగుతుందని స్పష్టం చేశారు. అలాగే అత్యాశకు పోయి సైబర్ క్రైమ్ ఆన్లైన్ మోసాలు ,లోన్ యాప్స్ గురవుతున్నారని వాటికి జోలికి పోకుండా ఉండాలని, ఎవరైనా ఆన్ లైన్ మోసాలకు గురైతే సైబర్ క్రైమ్ హెల్ప్ లైన్ నెంబర్ 1930 కి సమాచారం ఇవ్వాలని, అలాగే మహిళలకు ఏదైనా ప్రమాదం ఉన్నట్లయితే, బెదిరింపులకు గురైతే వెంటనే 100 నంబర్ కు డయల్ చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమం లో షీ టీమ్ సభ్యులు మౌనిక, సురేష్, ఐకేపీ ఏపీఎం శైలజ శాంతి, మహిళలు పాల్గొన్నారు.

# రామగిరి మండలంలో ఎంపిటిసి స్థానాలను పెంచాలి

**సూర్య, సెంటినరీ కాలనీ**
రామగిరి మండలం లో జనాభా ప్రాతిపదికన ప్రకారం మరియు గ్రామ పంచాయతీ ప్రకారం ఎంపిటిసి స్థానాలను పెంచాలని బిజెపి జిల్లా ఎంపీటీసీల ఫోరం మాజీ అధ్యక్షుడు మొలుమూరి శ్రీనివాస్ ప్రభుత్వాన్ని కోరారు. రెండు, మూడు గ్రామ పంచాయతీలకు ఒక ఎంపీటీసీ ఉన్నదని, అలా ఉండడం వలన అధికారులకు, ప్రజాప్రతినిధులకు, స్థానిక నాయకులకు, స్థానిక గ్రామాలకు ఇబ్బందుల అవుతున్నాయన్నారు. దాన్ని దృష్టిలో ఉంచుకొని జనాభా ప్రతిపాదన గ్రామ పంచాయతీకి ఒక ఎంపీటీసీ ఉండేలాగా చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో తీగల శ్రీధర్, మెరుగు శ్రీకాంత్, నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.



# రోడ్డు వెడల్పు వద్దే వద్దు.బైపాస్ రోడ్డే ముద్దు.

## - ఫోర్ వే లైన్ సర్వే పనులను అడ్డుకున్న గ్రామస్తులు - సుందరగిరిలో గ్రామస్తుల రాస్తారోకో

**సూర్య చిగురుమామిడి**

చిగురుమామిడి గ్రామంలో నుండి నాలుగు వరుసల రహదారి నిర్మాణం చేపట్టవద్దని,బైపాస్ మీదుగా ఫోర్ వే లైన్ నిర్మాణం చేపట్టాలని డిమాండ్ చేస్తూ కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం సుందరగిరిలో కరీంనగర్ టు హుస్నాబాద్ ప్రధాన రహదారిపై బుధవారం గ్రామస్తులు రాస్తారోకో చేపట్టారు.కొత్తపల్లి నుండి హుస్నాబాద్ వరకు నిర్మిస్తున్న నాలుగు లైన్ల రహదారిని గ్రామంలో నుండి వెయ్య వద్దని పెద్ద ఎత్తున ఆందోళన వ్యక్తం చేశారు.గ్రామస్తులకు ఎలాంటి సమాచారం ఇవ్వకుండా ఇండ్ల వద్దకు వచ్చి సర్వే చేయడం, మార్కింగ్ ఇవ్వడంతో ప్రజలు భయాందోళన గురయ్యారన్నారు.రోడ్డు వెడల్పు వద్దే వద్దు,బైపాస్ రోడ్డే ముద్దు అంటూ నినాదాలు చేశారు.రోడ్డు సెంటర్ నుండి 50ఫీట్లు తీయడంతో చాలామంది పెద్ద ఎత్తున నష్టపోతారని,నాలుగు లైన్ల రహదారి వేస్తే నిర్మాణంలో తమ ఇండ్లు కోల్పోతమని ఆవేదన వ్యక్తం చేశారు.కాయ కష్టం చేసి భూములు



అమ్ముకొని లక్షలాది రూపాయలు వెచ్చించి ఇళ్ల స్థలాలు కొనుక్కొని నిర్మించుకున్నామని కన్నీరు మున్నీరయ్యారు.గ్రామ శివారు నుండి బైపాస్ రోడ్డుతో నాలుగు లైన్ల రహదారి వెయ్యాలని అధికారులను, రాష్ట్ర మంత్రిని పలువురు కోరారు.పోలీసులు వచ్చి నచ్చచెప్పిన వినకుండా గ్రామస్తులు నిరసన కొనసాగించడంతో గంటన్నర సేపు వాహనాల రాక పోకలకు తీవ్ర అంతతరాయం కలగడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు.తహసిల్దార్,ఆర్డీవో వచ్చి హామీ ఇస్తేనే ఆందోళన విరమిస్తామంటూ రోడ్డుపై నినాదాలు చేస్తూ బైఠాయించారు.

సమాచారం తెలుసుకున్న హుస్నాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతిరెడ్డి,తహసిల్దార్ ముద్దసాని రమేష్,ఎస్సై సాయి కృష్ణ,మాజీసర్పంచ్ శ్రీముర్తి రమేష్ వచ్చి నచ్చ చెప్పడంతో గ్రామస్తులు ఆందోళన విరమించారు.ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ జంగా వెంకటరమణారెడ్డి,బాకం సంపత్, రామోజు కృష్ణమాచారి,తాళ్లపల్లి సంపత్ గౌడ్,బొగ్గుల సంతోష్,కంది శ్రీనివాస్,తాళ్లపల్లి చిన్న చంద్రయ్య,పైడిపల్లి అంజయ్య,కక్కెర్ల వెంకటేష్, మొలుగురి రమేష్,ఎనగందుల రాజు,బొల్లబత్తిని రవీందర్, గందె వెంకటేష్,బుర్ర రాజయ్య, కక్కెర్ల అశోక్, వంతడుపుల బాలయ్య, శ్రీమూర్తి వెంకట ముత్యం,కక్కర్ల రాజయ్య,కందుకూరి శ్రీనివాస్, కక్కెర్ల బాలయ్య,కక్కర్ల శ్రీనివాస్ గౌడ్,తదితరులు పాల్గొన్నారు. సుందరగిరి గ్రామంలో నుండి ఫోర్ వే లైన్ వేస్తే పెద్ద ఎత్తున ఆందోళనలను చేస్తామని పలువురు గ్రామస్తులు హెచ్చరించారు.



## ప్రభుత్వ స్కూల్స్ లో చదివే విద్యార్థులకు ఉచిత బస్సులను ఏర్పాటు చేయాలి

**సూర్య, వీణవంక**

ప్రభుత్వ స్కూల్స్ లో చదివే విద్యార్థులకు ఉచిత బస్సులను ఏర్పాటు చేయాలని వీణవంక మండల తహాశీల్దార్ రజిత కి బిసి, ఎస్సీ, ఎస్టీ, జేఏసి కమిటి సభ్యులు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్రంలో దాదాపు 20 వేలకు పైగా ఉన్న ప్రభుత్వ పాఠశాలలో దాదాపు 22 లక్షల మంది పైగా విద్యార్థులు చదువుకుంటున్నారని, వీరిలో 90 శాతం విద్యార్థులు తాము చదువుకుంటున్న పాఠశాలకు దూరంగా నివాసం ఉంటున్నవారు కాబట్టి ప్రతి ప్రభుత్వ ప్రాథమిక, ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో చదువుతున్న ప్రతి 30 మంది విద్యార్థులకు ఒక బస్సు చొప్పున ఏర్పాటు చేసి విద్యార్థులను స్కూల్స్ కు తీసుకెళ్లాలని అన్నారు. దీని ద్వారా వారి సమయం, శక్తి వృధా కాకుండా ఉంటుందని, చదువుపై మరింత శ్రద్ధ పెడతారని, కొంత మేరకు సెమీ రెసిడెన్షియల్ స్కూల్ గా ఏర్పాటు చేసుకునే అవకాశం కలుగుతుందని, తప్పకుండా ఈ డిమాండ్ ను నెరవేర్చాలని మీ ద్వారా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి జిల్లా కలెక్టర్ లకు బిసి, ఎస్సీ, ఎస్టీ, జేఏసీ తరపున డిమాండ్ చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిసి, ఎస్సీ, ఎస్టీ, జేఏసి వీణవంక మండల కమిటి సభ్యులు బి. వీరస్వామి, రాచర్ల గణేష్ రజక, తిరుపతి గౌడ్, గడ్డి శ్రీనివాస్ యాదవ్, సాయి కుమార్, మహంకాళి రమేష్, గాజుల కుమార్, పృథ్వీరాజ్, సదానందం, వంశీ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## అధికారుల సమస్యలను పరిష్కరించాలని వినతి

**సూర్య, సెంటినరీ కాలనీ**




సింగరేణి సంస్థలో అధికారుల సమస్యలను పరిష్కారించాలని డైరెక్టర్ (పా) గౌతమ్ పోట్రు ను అధికారుల సంఘం నాయకులు కోరారు. గోదావరిఖని క్యాంప్ ఆఫీస్ లో ఇటీవల డైరెక్టర్(పా) బాధ్యతలు స్వీకరించిన గౌతమ్ పోట్రు ను సింగరేణి అధికారుల సంఘం నాయకులు శాలువాతో సన్మానించి బోకే అందించారు. ఉచిత విద్యుత్, ఐఐటీ ఫీజు రియింబర్స్మెంట్, పదోన్నతుల సమస్యలు పరిష్కరించాలని, పి ఆర్ పి సర్క్యులర్ వెంటనే ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ జనరల్ సెక్రటరీ పెద్ది నర్సింహులు, బ్రాంచ్ వైస్ ప్రెసిడెంట్ పొనుగోటి శ్రీనివాస్, ఆర్జీ-1 ఏరియా నుంచి ప్రెసిడెంట్ బి.మల్లేశం, జనరల్ సెక్రటరీ కె.మల్లేశం, వైస్ ప్రెసిడెంట్ పెరుమాండ్ల శ్రీనివాస్, జాయింట్ సెక్రటరీ రావుల దామోదర్,పాల్గొన్నారు.

## జర్నలిస్టు ప్రసాద్ కు ఘన నివాళి

**సూర్య రాజన్న సిరిసిల్ల**

సిరిసిల్ల నియోజకవర్గ టీవీ9 రిపోర్టర్ గర్దాస్ ప్రసాద్ కు తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్టుల సంఘం రాజన్న సిరిసిల్ల జిల్లా కమిటీ, టెంజు ఆధ్వర్యంలో సిరిసిల్ల పట్టణంలో బుధవారం ఘనంగా నివాళులర్పించారు. మృతుడు గర్దాస్ ప్రసాద్ చిత్రపటానికి పూలమాలలు వేసి రెండు నిమిషాలు మౌనం పాటించి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా మృతుడి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి సంతాపాన్ని వ్యక్తం చేశారు. అనంతరం టియుడబ్ల్యూజే 143 జిల్లా అధ్యక్షులు లాయక్ పాషా, టెమ్జు అధ్యక్షులు ఇరుకుల ప్రవీణ్ మాట్లాడుతూ గర్దాస్ ప్రసాద్ మరణం జర్నలిస్టు సమాజానికి తీరని లోటు అన్నారు. కడు పేదరికంతో కొట్టుమిట్టాడుతున్న ప్రసాద్ కుటుంబ సభ్యులకు తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్టుల సంఘం అండగా ఉంటుందని భరోసా కల్పించారు. రాష్ట్ర ప్రభుత్వం తరపున మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసి డబుల్ బెడ్ రూమ్ ను మంజూరు చేయాలని వారు కోరారు. మీడియా అకాడమీ నుండి మృతుని కుటుంబ సభ్యులకు సహాయ సహకార అందేలా యూనియన్ ప్రతినిధులు కృషి చేస్తారన్నారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శులు సామల గట్టు మహమ్మద్ అజీమ్ లతోపాటు, సీనియర్ పాత్రికేయులు రాపల్లి సంతోష్ , సుకుమార్, పర్కల ప్రవీణ్, ప్రసాద్ రెడ్డి, కలీం, రియాజ్ ,గంగాధర్, తంగల్లపల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు వెంగల శ్రీనివాస్, మోర శ్రీకాంత్ , రెడ్డి రాజశేఖర్, గద గోని సాగర్, మధు, పెద్ద సంఖ్యలో జర్నలిస్టులు పాల్గొన్నారు.




## సెస్ పై ఆరోపణలు అవాస్తవం

### - సెస్ డైరెక్టర్ గౌరినేని నారాయణరావు

**సూర్య గంభీరావుపేట**



సెస్ పై ఆరోపణలు పూర్తిగా అవాస్తవమని, నాగంపేట సబ్ స్టేషన్ నుండి పొన్నాలపల్లి రైస్ మిల్లుకు అక్రమంగా విద్యుత్ కనెక్షన్ ఇస్తున్నారని ఆరోపణలు ఏమాత్రం వాస్తవం లేదని సెస్ డైరెక్టర్ గౌరినేని నారాయణరావు పేర్కొన్నారు. బుధవారం సెస్ కార్యాలయంలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. 19-10-2022 సంవత్సరంలో విద్యుత్ కనెక్షన్ల కొరకు రైస్ మిల్లుకు డబ్బులు చెల్లించి అనుమతి పొందారని, అందుకే విద్యుత్ కనెక్షన్ ఇవ్వడం జరిగిందని అన్నారు. 2022 డిసెంబర్లో కొత్త కొత్త పాలకవర్గం ఏర్పడిందని, మా పాలకవర్గం కంటే ముందే కలెక్టర్ చైర్మన్ గా ఉన్నప్పుడే ఈ విద్యుత్ కనెక్షన్ ఇచ్చారని ఆ కనెక్షన్ కు మాకు ఎలాంటి సంబంధం లేదని రైతులు గమనించాలని సూచించారు. ఈ విషయాన్ని పూర్తిగా ఖండిస్తున్నామని అన్నారు. సెస్ పాలకవర్గం అవినీతికి పాల్పడుతుందని ఆరోపించడం సరికాదన్నారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా లో వోల్టేజ్ సమస్య ఎక్కడ ఉంటే అక్కడ అదనపు ట్రాన్స్ఫార్మర్లను ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. ఈ సంవత్సరంలో 454లూజ్ పోల్స్ వేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో సెస్ ఏఈ ఆనంద్ పాల్గొన్నారు.

## సమస్య తీర్చాలని కమిషనర్ కు వినతి

**సూర్య, హుజురాబాద్**



హుజురాబాద్ పట్టణంలో 23 వార్డులో బేడ బుడగ జంగాల కాలనిలో బావి పై కప్పు లేక ఇబ్బందులు పడుతున్నారని, వాటిని తీర్చాలని బుధవారం హుజురాబాద్ మున్సిపల్ కమిషనర్ కే. సమ్మయ్యకు బేడ బుడగ జంగం జన సంఘం రాష్ట్ర అధ్యక్షులు సిరిపాటి వేణు వినతి పత్రం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బావికి పై కప్పు లేకపోవడం వల్ల అందులో జంతువులు పడి మరణిస్తున్నాయని, దీనివల్ల నీరు కలుషితం అవుతున్నాయని, ఇతర ప్రమాదాలు జరగకుండా బావిపై జాలి వేయించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో భూతం అంజి, తూర్పాటి రామచంద్రం తదితరులు పాల్గొన్నారు.

## మణుగూరు లో ఈపి ఆపరేటర్ గల్లంతు

### - రత్నాపూర్ లో విషాదం

**సూర్య, సెంటినరీ కాలనీ**



రామగిరి మండలం రత్నాపూర్ గ్రామానికి చెందిన సింగరేణి ఈపి ఆపరేటర్ మణుగూరు లో రేగుల గండి చెరువు లో బుధవారం సాయంత్రం గల్లంతు అయ్యారు. సింగరేణి సమ్మె ఉండడంతో సరదాగా గడుపుదామని మిత్రులతో కలిసి చెరువు వద్దకు వెళ్లారు. చెరువులో ఈత కొడుతుండగా ఆకస్మికంగా గల్లంతు అయ్యారు. పోలీసులు, రెస్క్యూ సిబ్బంది గాలింపు చర్యలు చేపట్టారు. శ్రీరాంపూర్ డివిజన్ లో పనిచేస్తున్న ఇతను ఆరు నెలల క్రితం ఈపి ఆపరేటర్(145 బ్యాచ్) గా పదోన్నతి పొంది మణుగూరు కు బదిలీ అయ్యారు.

## ఇల్లందకుంట తహసిల్దారుగా రాజమల్లు బాధ్యతల స్వీకరణ

**సూర్య, ఇల్లందకుంట**



ఇల్లందకుంట నూతన తహసిల్దారుగా డి.రాజమల్లు బుధవారం బాధ్యతలను స్వీకరించారు. ఈ సందర్భంగా సిబ్బంది పుష్పగుచ్చం ఇచ్చి స్వాగతం పలికారు. బాధ్యతల స్వీకరణ అనంతరం తాసిల్దార్ మాట్లాడుతూ మండల ప్రజలు రెవెన్యూ సంబంధిత సమస్యలను కార్యాలయానికి వచ్చి పరిష్కరించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసిల్దార్ సర్దార్ మన్వీత్ సింగ్, గిరిధవర్ నాగరాజు, సీనియర్ జూనియర్ అసిస్టెంట్లు, ఇతర రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## సిఐటియు ఆధ్వర్యంలో ధర్నా

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**



జులై 9 వ రోజున దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె లో భాగంగా ఆశ వర్కర్ లు, గ్రామపంచాయతీ సిబ్బంది బుధవారం కాల్వ శ్రీరాంపూర్ అంబేద్కర్ చౌరస్తా నుండి తహసిల్దార్ కార్యాలయం వరకు సిఐటియు ఆధ్వర్యంలో ర్యాలీగా వెళ్లి,అనంతరం ప్రధాన రహదారి పై బైఠాయించి ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జులై 9న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె చేయాలని కార్మిక,ఉద్యోగ సంఘాలు పిలుపునివ్వగా, అందులో భాగంగా సమ్మె నిర్వహిస్తున్నామని అన్నారు. కేంద్ర ప్రభుత్వం తెచ్చే నాలుగు లేబర్ కొడ్స్ లను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కార్మికులను యజమానులకు బానిసలుగా మార్చే ఈ నాలుగు లేబర్ కోడ్స్ ను రద్దు చేయాలని లేకుంటే కేంద్ర ప్రభుత్వంపై భారత కార్మిక వర్గం తిరుగుబాటు చేస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కార్మికులు, అంగన్వాడి టీచర్లు, మహిళా కార్మికులు, తదితర రంగాల వారు పాల్గొన్నారు.

# సిరిసిల్లలో సార్వత్రిక సమ్మె విజయవంతం

**సూర్య సిరిసిల్ల టౌన్**

కార్మిక రైతు వ్యతిరేకంగా కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా వ్యవహరిస్తున్న మోడీ ప్రభుత్వం విధానాలను నిరసిస్తూ దేశవ్యాప్తంగా చేపట్టిన సార్వత్రిక సమ్మె రాజన్న సిరిసిల్ల జిల్లాలో విజయవంతం అయింది.స్వతంత్రానికి ముందు బ్రిటిష్ వారితో కొట్లాడి సాధించుకున్న చట్టాలను ప్రస్తుత మోడీ ప్రభుత్వం నాలుగు లేబర్ కోల్డ్ గా విభజించి కార్మికులను కట్టు బానిసలుగా చేస్తున్నారని దేశవ్యాప్తంగా ఉన్న పది కేంద్ర కార్మిక సంఘాలు సార్వత్రిక సమ్మెకు పిలుపునివ్వగా సిరిసిల్లాలో విజయవంతమైంది .అన్ని కార్మిక సంఘాలు,బిజెపి పార్టీ మినహా అన్ని కార్మిక సంఘాల నేతలు స్థానిక ఆర్డీవో కార్యాలయం నుండి ర్యాలీగా గాంధీచౌక్ మీదుగా అంబేద్కర్ చౌరస్తాకు చేరుకున్నారు .రోడ్డుపై బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా కార్మిక సంఘాల నేతలు




మాట్లాడుతూ కార్మికులు రైతులకు అనుబంధ సంస్థలు సంపూర్ణ మద్దతుతో సార్వత్రిక సమ్మె చేపడుతున్నట్లు తెలిపారు. కేంద్రంలో మూడవసారి అధికారంలోకి వచ్చిన బిజెపి కార్మిక వ్యతిరేక విధానాల్ని అవలంబిస్తూ కార్పొరేట్ శక్తులకు ఊడిగం చేస్తున్నాయని ఆరోపించారు.నాలుగు లేబర్ కోట్ల వల్ల కార్మికులకు తీవ్ర నష్టం వాటిల్లుతుందని వాటిని రద్దు చేయాలని మోడీ సర్కార్ను డిమాండ్ చేశారు.మోడీ విధానాలతో నిరుద్యోగం, ద్రవయోల్బణం పెరిగిందని ఆరోగ్యం విద్య పౌర సేవలు తగ్గాయన్నారు.వీటితోపాటు కార్మికులకు సంబంధించిన 17 చట్టాలను సవరించాలని వారు డిమాండ్ చేశారు.మరోవైపు రాష్ట్ర ప్రభుత్వం కార్మికుల పని గంటల్ని పెంచుతూ 282 జీవోను విడుదల చేసిందని దానిని తక్షణమే ఉపసంహరించుకోవాలని కార్మిక సంఘాల నేతలు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి కడారి రాములు, ఏఐటియుసి అధ్యక్షులు అధ్యయనం,సిపిఐ నాయకులు జిల్లా కార్యదర్శి మంద సుదర్శన్, ఏఐటియుసి జిల్లా ఉపాధ్యక్షులు పంతం రవి, మీసం లక్ష్మణ్,సిఐటియు జిల్లా కార్యదర్శి కోడం రమణ, సిఐటియు రాష్ట్ర అధ్యక్షురాలు రామయ్య, ఐఎన్టిసి గొట్టె రుక్మిణి,గోనెల్లప్ప,ఆకుల రాములు,జిందం ప్రసాద్,సోమిశెట్టి దశరథం, వెంగళ వంగల,కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు చొప్పదండి ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.



## సి ఏం ఆర్ ఎఫ్ చెక్కుల గోల్మాల్ పై ఎస్సైకు ఫిర్యాదు చేసిన బిఆర్ఎస్ నాయకులు

**సూర్య కొడిమ్యాల**

సీఎంఆర్ఎఫ్ చెక్కులు గోల్మాల్ పై బుధవారం బిఆర్ఎస్ నాయకులు కొడిమ్యాల పోలీస్ స్టేషన్లో ఎస్ఐకి ఫిర్యాదు చేశారు అనంతరం మండల కేంద్రంలో విలేఖరుల సమావేశంలోవారు మాట్లాడుతూ. నిరుపేదల ప్రజల వైద్య ఖర్చులకోసం రాష్ట్ర ప్రభుత్వం సీఎంఆర్ఎఫ్ ద్వారా లబ్ధి దారులకు ఆర్థిక సాయం అందజేస్తుంది దీన్ని ఆసరాగా తీసుకున్న కొందరు కాంగ్రెస్ నాయకులు చెక్కులను తమ ఖాతాల్లో వేసుకొని అక్రమాలకు పాల్పడుతున్నారని కొడిమ్యాల బీఆర్ఎస్ కొడిమ్యాల పట్టణ అధ్యక్షులు కొత్తూరి స్వామి కొడిమ్యాల మండల యూత్ అధ్యక్షులు గడ్డం లక్ష్మారెడ్డి యువ నాయకులు రాచకొండ చంద్రమోహన్ ఆరోపించారు. కొడిమ్యాల కు చెందిన కాంగ్రెస్ నాయకుడు కొడిమ్యాల మండల వ్యాప్తంగా ఎవరికి సీఎంఆర్ఎఫ్ చెక్కులు వచ్చినా లబ్ధి దారులకు ఇవ్వకుండా దగ్గర పెట్టుకొని అక్రమాలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. సుమారు ఆరు లక్షల విలువ కలిగిన చెక్కులను నాయకుల దగ్గర ఉంచుకొని లబ్ధి దారుల ను ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఆరోపించారు. తక్షణమే అన్ని చెక్కులు లబ్ధిదారులకు అందజేయాలని, అక్రమార్కులను గుర్తించాలని %దీ=ూ% పార్టీ మండల నాయకులు కొత్తూరి స్వామి గడ్డం లక్ష్మారెడ్డి రాచకొండ చంద్రమోహన్ మహిళా నాయకురాలు గాదె స్రవంతి మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కోరండ్ల నరేందర్ రెడ్డి తిరుమలపూర్ పాక్స్ చైర్మన్ పోలు రాజేందర్ తాజా మాజీ సర్పంచులు చెక్కపెల్లి స్వామిరెడ్డి పిల్లి మల్లేశం గుంటి తిరుపతి బొడ్డు రమేష్ %దీ=ూ% పార్టీ మండల ఉపాధ్యక్షులు రొడ్డ శరత్ కందుల రమణ రెడ్డి చెట్పల్లి హరిందర్ బుర్ర సంతోష్ కుమార్ రామంచ లక్ష్మణ్ ఆకునూరి మల్లయ్య పవన్ పదిగేలా దేవయ్య ఈదురి మహేష్ %దీ=ూ% పార్టీ పత్రిక సమావేశంలో తెలిపారు.

## ఘనంగాఏబీవీపీ ఆవిర్భావ దినోత్సవం.

**సూర్య జూలపల్లి**

అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ 77వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా బుధవారం మండల కేంద్రంలో స్టూడెంట్స్ ఫర్ సేవ స్టేట్ కో- కన్వీనర్ సందనవేణి ఓమేష్ జెండా ఆవిష్కరించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ 1949 జులై 9న ఢిల్లీ కేంద్రంగా ప్రారంభమై జాతీయవాద సిద్ధాంతాలతో ఎంతోమంది విద్యార్థులను జ్ఞాన శీల ఏకత సాధనలకై జాతీయ పునః నిర్మాణం కోసం పనిచేస్తున్న విద్యార్థి సంఘమని,విద్యారంగ సమస్యలను ఎత్తిచూపుతూ విద్యార్థుల గొంతుకగా మారి ఎన్నో ఉద్యమాలు నిర్వహించి 77 వసంతాలు పూర్తిచేసుకుని అతిపెద్ద విద్యార్థి సంఘంగా ప్రపంచవ్యాప్తంగా అవతరించిందన్నారు. పాఠశాల స్థాయి నుండి యూనివర్సిటీ స్థాయి వరకు ప్రతి విద్యార్థిని జాతీయ భావ సిద్ధాంతాల వైపు నడిపిస్తూ దేశ హితం కోసం పనిచేస్తున్న విద్యార్థి సంఘమని కొనియాడారు. ఈ కార్యక్రమంలోహరీష్ శ్రవణ్ మహిపాల్ సృజన్ విద్యార్థులు పాల్గొన్నారు.




## రాష్ట్రంలో పరిజ్ఞానంలేని పరిపాలన

**- బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య**

**సూర్య సిరిసిల్ల టౌన్**

రాష్ట్రంలో ప్రజా సమస్యలపై పరిజ్ఞానం లేని రేవంత్ రెడ్డికి ముఖ్యమంత్రి పదవి,బండి.సంజయ్ కి కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి హెూదా యాదృచ్ఛికంగా వచ్చాయని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య విమర్శించారు. వీరిలో ఏ ఒక్కరికీ ప్రజా సమస్యలపై కనీస పరిజ్ఞానం లేదని ఎద్దేవ చేశారు. ఉదయం లేవగానే ఉద్యమ నాయకులు కేసీఆర్, కేటీఆర్,హరీష్ రావులను విమర్శించడమే లక్ష్యంగా పని చేస్తున్నారని అన్నారు.ప్రజాపాలన అందిస్తామ ని ముఖ్యమంత్రి పదవి చేపట్టిన రేవంత్ రెడ్డి పాలన చేతగాక బూతు మాటలకు కేరాఫ్ అడ్రస్ గా మారిపోయాడ ని విమర్శించారు.ఏనాడు తెలంగాణ ఉద్యమంలో పాల్గొనని రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అయ్యాడని, అదే తరహాలో బండి సంజయ్ యాదృచ్ఛికంగా కేంద్ర మంత్రి పదవిని దక్కించుకున్నాడని పేర్కొన్నారు.ఆంధ్రపాలకుల మోచేతి నీళ్లు త్రాగే వ్యక్తులు రాష్ట్రంలో అలజడులు సృష్టిస్తున్నారని ఆరోపించారు.పదేండ్ల పాలనలో కేసీఆర్ తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నిలిపారని కొనియాడారు.ప్రభుత్వంలో పని చేస్తున్న ఏ ఒక్క నాయకుడికి ప్రజాసమస్యలపై పట్టింపులే దన్నారు.ప్రజాపాలన పేరుతో అధికారం చేపట్టి ప్రతిపక్ష నేతలపై అక్రమ కేసులు పెడుతూ పొద్దు గడుపుతున్నారని అన్నారు.రైతు సమస్యలపై కేసీఆర్,కేటీఆర్ ఎవరైనా చర్చకు రావాలని రేవంత్ రెడ్డి సవాల్ విసిరి డిల్లీకి పారిపోయాడని ఎద్దేవ చేశారు.ఆంధ్ర పత్రిక యజమాని రాధాకృష్ణ బ్రోకర్, పనులు చేస్తూ తెలంగాణపై విషం చిమ్ముతున్నాడ ని పత్రిక మూసుగులో అక్రమ వార్తలు రాస్తూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నాడని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ ప్రజల చేతిలో పతనం తప్పదని హెచ్చరించారు.రాష్ట్ర అభివృద్ధి ఫలాలను ప్రజలకు అందించిన నాయకుడు కేసీఆర్ అని కొనియాడారు.ఈ కార్యక్రమంలో సిద్ధం వేణు,జిందం చక్రపాణి,న్యాలకొండ రాఘవ రెడ్డి,కుంభాల మల్లారెడ్డి,బండ నరసయ్య, ఎదురుగట్ల చంద్ర గౌడ్, మ్యాన రవి,గడ్డం భాస్కర్, కంచర్ల రవి,సాయికిరణ్, ఆఫ్రోజ్,అజ్జు,జోషల్ తదితరులు పాల్గొన్నారు.

## ఖర్చు చేసిన నిధులపై పూర్తి సమాచారం ఇవ్వండి

**సూర్య,మంథని రూరల్**

మంథని మండలంలోని పోతారం గ్రామంలో 2018 నుండి 2025 జూన్ వరకు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల నుండి వచ్చిన నిధుల నుండి గ్రామంలో చేపట్టిన అభివృద్ధి పనుల పై ఖర్చు చేసిన పూర్తి వివరాలు అందించాలని కారంగుల సురేష్ సమాచార హక్కు చట్టం ద్వారా గ్రామ కార్యదర్శికి దరఖాస్తు చేశారు. సమాచార హక్కు చట్టం ద్వారా తనకు పూర్తి వివరాలతో కూడిన సమాచారం ఇవ్వాలని బుధవారం పోతారం గ్రామ కార్యదర్శికి దరఖాస్తు సమర్పించారు.2018 నుండి 2025 జూన్ వరకు ఏఏ అభివృద్ధి పనులు చేపట్టారు వాటికి సంబంధించిన ఖర్చులతో పాటు పూర్తి సమాచారాన్ని అందించాలని ఆయన కోరారు.




## యజమానులకు లాభం చేకూర్చే లేబర్ కోడ్స్ రద్దు చేయాలి

**- లేనియెడల తిరుగుబాటు తప్పదు**

**- సిఐటియు జిల్లా కార్యదర్శి ఎరవెల్లి ముత్యం రావు**

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**

కార్మికులకు నష్టం చేస్తూ యజమానులకు లాభం చేకూర్చే లేబర్ కోడ్స్ రద్దు చేయకుంటే తిరుగుబాటు తప్పదని సిఐటియు జిల్లా కార్యదర్శి ఎర్రవెల్లి ముత్యంరావు అన్నారు.జులై 9 దేశవ్యాప్త సమ్మె లో భాగంగా బుధవారం కాల్వ శ్రీరాంపూర్ అంబేద్కర్ చౌరస్తా నుండి తహసిల్దార్ కార్యాలయం వరకు సిఐటియు ఆధ్వర్యంలో ర్యాలీగా వెళ్లివెళ్లి,అనంతరం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ముత్యంరావు మాట్లాడుతూ జులై 9న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె చేయాలని కార్మిక,ఉద్యోగ సంఘాలు పిలుపునివ్వగా, అందులో భాగంగా సమ్మె నిర్వహిస్తున్నామని అన్నారు. కేంద్ర ప్రభుత్వం తెచ్చే నాలుగు లేబర్ కోడ్స్ అమలులోకి వస్తే ప్రస్తుతం 8 గంటల పని విధానం 12 గంటలుగా మారుతుందని,సమ్మె హక్కు నిర్వీర్యం అవుతుందని, ఇప్పటివరకు కార్మికులకు అందుతున్న పీఎఫ్, ఈఎస్ఐ, బోనస్, సెలవులు లాంటి సంక్షేమ చర్యలన్నీ ఆపివేస్తారని, అసలు కార్మిక సంఘాలు పెట్టుకునే అవకాశాన్ని లేకుండా ఈ లేబర్ కోడ్స్ లో పొందుపరిచారని, అందులో భాగంగానే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం జూలై 5న జీవో నెంబర్ 282 ద్వారా 8 గంటల పనిని 10 గంటలకు పెంచుతూ ఉత్తర్వులు ఇచ్చిందని, దీని వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. అందుకే కార్మికులను యజమానులకు బానిసలుగా మార్చే ఈ నాలుగు లేబర్ కోడ్స్ ను రద్దు చేయాలని లేకుంటే కేంద్ర ప్రభుత్వంపై భారత కార్మిక వర్గం తిరుగుబాటు చేస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కార్మికులు, అంగన్వాడి టీచర్లు, మహిళా కార్మికులు, తదితర రంగాల వారు పాల్గొన్నారు.

## నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలి

**- సిఐటియు మండల కన్వీనర్**

**సూర్య, వీణవంక**

కేంద్ర ప్రభుత్వం కార్మికులకు వ్యతిరేకంగా తీసుకవచ్చిన నాలుగు లేబర్ కోడ్ లను వెంటనే రద్దు పరచాలని, సిఐటియు మండల కన్వీనర్ పిల్లి రవి యాదవ్ డిమాండ్ చేశారు. దేశ వ్యాప్తంగా సార్వత్రిక సమ్మెలో భాగంగా బుధవారం వీణవంక మండల కేంద్రములో సిఐటియు మండల కన్వీనర్ పిల్లి రవి యాదవ్ ఆధ్వర్యములో కార్మికులు వీణవంక బస్ స్టాండ్ నుండి బ్యాంకు వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం కన్వీనర్ మాట్లాడుతూ 29 పాత చట్టాలను యధావిధంగా కొనసాగించాలని, రోజుకు 8 గంటల పని సమయంగా కొనసాగించాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం అవలంభిస్తున్న ధోరణి కార్పొరేట్ సంస్థలకు లాభం చేకూరే విధంగా ఉందని అన్నారు. కొత్త చట్టాలను రద్దు చేసి, పాత చట్టాలను కొనసాగించినట్లయితే రానున్న రోజుల్లో ఉద్యమాలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పంచాయితీల జిల్లా కమిటీ సభ్యుడు కండె సదయ్య, కో కన్వీనర్ డి. వెంకటేష్, తడిగొప్పుల రాజయ్య, హమాలీ కార్మికులు మంత్రి రవి, నకీర్త ఓదెలు, యార రమేష్, బండి ఐలయ్య, భవన నిర్మాణ నాయకులు సుధాకర్, సమ్మయ్య, ఆశీర్వాదంతో పాటు 60 మంది పాల్గొన్నారు.

## ఆశా కార్యకర్తల ర్యాలీ

**- తాసిల్దార్ ముద్దసాని రమేష్ కు వినతి పత్రం అందజేసిన ఆశాలు**

**సూర్య చిగురుమామిడి.**

చిగురుమామిడి మండలం, దేశవ్యాప్త సార్వత్రికసమ్మెలో భాగంగా సీ ఐ టీ యూ యూనియన్ సహాయక కార్యదర్శి మారెళ్ళ శ్రీలత ఆధ్వర్యంలో చిగుం ంవ ూమిడిమండల బస్టాండ్ నుండి తాసిల్దార్ కార్యాలయం వరకు ఆశా కార్యకర్తలు, ర్యాలీ నిర్వహించి, అనంతరం తాసిల్దార్ రమేష్ కు వినతి పత్రం అందజేసినా ఆశాలు.వారు మాట్లాడుతూ. కార్మికులు ఎంతగానో పోరాడి తమ ప్రాణాలు అర్పించి తీసుకొచ్చిన 29 కార్మిక చట్టాలను రద్దు చేసి, కార్మికులకు నష్టం కలిగించే నాలుగు లేబర్ కోడ్స్ ను తీసుకొచ్చింది, ఈ లేబర్ కోడ్స్ అమలుకై తీవ్రంగా ప్రయత్నిస్తున్నది ఈ చర్యలు భారత రాజ్యాంగంలో ఆర్టికల్19(1) సి ఆర్టికల్21,24 39 (ఈ లేబర్ కోడ్స్ కార్మికులకు నష్టం కలిగించే విధంగా సంఘం పెట్టుకునే హక్కు లేకుండా, 8 గంటల పని విధానాన్ని రద్దు చేసి, 10 గంటలకు పెంచింది, ఉద్యోగ భద్రత లేదు,అట్లాగే ప్రభుత్వ రంగ సంస్థప్రైవేటీకరణ, చేస్తా ఉన్నది